# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LGTV

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,226 | పేజీలు -12 | మంగళవారం -16 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,







## మెట్రో ఫేజ్-2ను అడ్డుకుంది ఆ ముగ్గురే

### కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదు

మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయి

మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు

సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చాం



హైదరాబాద్: మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన మిగతా 2 లో

### పశ్చిమాసియాలో శాంతికి మార్గం..

## అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ



ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాంతంలో వివాదానికి ముగింపు పలికేందుకు ఇరు దేశాల మధ్య అవగాహన కుదరడాన్ని మిగతా 2 లో

### యూపీలో 'ఇండియా' కూటమిలో

## ఎంఐఎం చిచ్చు.. భిన్నస్వరాలు




2027 యూపీ ఎన్నికల్లో ఎంఐఎంతో పొత్తుపై

ఇండియా కూటమిలో భిన్నాభిప్రాయాలు

ఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా విపక్షాలు వ్యూహరచన చేస్తున్న తరుణంలో, 'ఇండియా' కూటమిలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకునే అంశంపై

# హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోంది

### మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు

సీఎం రేవంత్ రెడ్డి

- కిషన్‌రెడ్డి, అశ్విని వైష్ణవ్‌పై రేవంత్ విమర్శలు
- మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు:ఐఆర్ఎఫ్‌సీ రుణం నిలిపేశారన్న వాదన
- మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు:ఎన్‌డీసీ ఇస్తే చాలన్న సీఎం
- మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు:బీజేపీ, బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్ : హైదరాబాద్ విస్తరణను అడ్డుకుంటుందని కేందమంత్రి జి.కిషన్ రెడ్డేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో టేకోవర్ కావాల్సిన మిగతా 2 లో




## అధికారులపై సీఎం రేవంత్ ఫైర్.. అవసరమైతే నేనూ రోడ్లపైకి వస్తా!

- వర్షాలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం
- అవసరమైతే తానూ రోడ్లపైకి వస్తానని వెల్లడి
- నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక




### అమరావతిలో సింగపూర్ వర్సిటీ...

## విద్యారంగంలో ముందడుగు

- గూగుల్, ఎన్‌యూఎస్‌తో కీలక భేటీలు
- గూగుల్ క్లౌడ్, సింగపూర్ వర్సిటీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీని ఏఐ, డేటా హబ్‌గా మార్చేందుకు గూగుల్ తో కీలక చర్చలు
- నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం

అమరావతి: సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు వివిధ సంస్థలతో వరుస భేటీలు నిర్వహిస్తూ బిజీగా ఉన్నారు. ఏపీని టెక్నాలజీ, విద్యారంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గూగుల్ క్లౌడ్, సింగపూర్ జాతీయ విశ్వవిద్యాలయం (ఎన్‌యూఎస్) ఉన్నత స్థాయి ప్రతినిధులతో వేర్వేరుగా మిగతా 2 లో

### దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు..

## కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు

కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మోదీ శుభాకాంక్షలు

- కష్టపడే నాయకుడని ప్రశంసలు
- బొగ్గు, గనుల రంగంలో సంస్కరణలు చేపట్టారని కితాబు
- అమిత్ షా సహా ఇతర కేంద్ర మంత్రులూ శుభాకాంక్షలు



ఢిల్లీ: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మిగతా 2 లో

### ఢిల్లీ మెడలు వంచుతామంటారు..

## ఇక్కడికొచ్చి సైలెంట్ అవుతారు

ఢిల్లీ వేదికగా 'జనసేన ప్రస్థానం' ప్రత్యేక సమావేశం

- అధికారం కోసం పార్టీ పెట్టలేదని పవన్ కల్యాణ్ స్పష్టీకరణ
- దేశ సమగ్రతే జనసేన ప్రధాన లక్ష్యమని వెల్లడి
- తెలంగాణ ఏర్పాటును తాను వ్యతిరేకించలేదన్న జనసేనాని
- విభజన జరిగిన తీరుపైనే తన ఆవేదన అని వ్యాఖ్య




అమరావతి: జనసేన పార్టీ ఢిల్లీ వేదికగా 'జనసేన ప్రస్థానం-జాతీయ సమగ్రత కోసం' అనే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ అధ్యక్షుడు మిగతా 2 లో




## హైదరాబాద్ స్ఫూర్తికి సాలార్‌జంగ్ మ్యూజియం ప్రతీక: డిప్యూటీ సీఎం భట్టి

- హైదరాబాద్ సాంస్కృతిక సామరస్యానికి సాలార్‌జంగ్ మ్యూజియం నిదర్శనమన్న భట్టి విక్రమార్క
- మ్యూజియం 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్, డిప్యూటీ సీఎం
- మ్యూజియం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్న భట్టి విక్రమార్క
- ఈ నెల 21 వరకు ప్లాటినం జూబ్లీ ఉత్సవాల నిర్వహణ

2లో



### రాష్ట్రంలో యూఎన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

## ఏర్పాటుకు ప్రతిపాదన

- తీరప్రాంత నగరాల రక్షణకు 'రైజప్'.. యూఎన్ హాబిటాట్‌కు సీఎం చంద్రబాబు ప్రతిపాదన
- సింగపూర్‌లో యూఎన్ హాబిటాట్ డైరెక్టర్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- సీఎం ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన యూఎన్ ప్రతినిధులు

అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సింగపూర్ పర్యటనలో భాగంగా రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రోస్‌బాక్‌తో ఆయన సమావేశమై మిగతా 2 లో

# పెట్టుబడులకు భారత్ స్వర్గధామం..

## సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు

- రాష్ట్ర అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం కావాలి: సీఎం చంద్రబాబు
- భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో భేటీ
- ఏపీ అభివృద్ధిలో సింగపూర్‌ను కీలక భాగస్వామిని చేయాలన్న చంద్రబాబు
- ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచన
- ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్న సీఎం



అమరావతి: ఏపీలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నేడు సింగపూర్‌లోని భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని, ఇక్కడి కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని చంద్రబాబు కోరారు. భారతదేశానికి, సింగపూర్‌కు మధ్య ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను ఈ సందర్భంగా హై కమిషనర్ అంబులే ముఖ్యమంత్రికి మిగతా 2 లో

### 33 ఏళ్లలో తొలిసారి..

## స్లోవేకియా గడ్డపై భారత ప్రధాని




1993 తర్వాత తొలిసారి స్లోవేకియాలో భారత ప్రధాని పర్యటన

భారత్-స్లోవేకియా ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యం

స్లోవేకియా అధ్యక్షుడు, ప్రధానమంత్రితో మోదీ కీలక చర్చలు

### మోదీ పర్యటనకు ‘ధురంధర్’ టచ్..
# మేక్రాన్ ఆసక్తికర పోస్ట్

ఢిల్లీ: భారత్–ఫ్రాన్స్ సంబంధాలకు బాలీవుడ్ టచ్ ఇచ్చారు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్. ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఆయన షేర్ చేసిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ చిత్రం ‘ధురంధర్’లోని ప్రముఖ ‘ఆరీ ఆరీ’ పాటను బ్యాక్‌గ్రౌండ్‌లో ప్లే చేస్తూ మోదీ పర్యటనలోని ముఖ్య ఘట్టాలను ఆ వీడియోలో పొందుపరిచారు. సుమారు 30 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోను ‘ఎక్స్’, ఇన్‌స్టాగ్రామ్‌లో మేక్రాన్ పోస్టు చేశారు. మోదీ, మేక్రాన్ పరస్పరం కరచాలనం చేసుకోవడం, ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడం నుంచి వీడియో ప్రారంభమవుతుంది. అనంతరం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో మోదీ పాల్గొన్న కార్యక్రమాలు, ఇరు దేశాల మధ్య సాంకేతికత, ఆవిష్కరణలు, వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించిన దృశ్యాలు కనిపిస్తాయి. భారతీయ పాప్ కల్చర్‌ను మేక్రాన్ తన సోషల్ మీడియా పోస్టుల్లో ఉపయోగించడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా భారత్ పర్యటన ముగిసిన తర్వాత ‘ధురంధర్’కు సంబంధించిన సంగీతంతో కూడిన వీడియోను ఆయన షేర్ చేశారు. దీంతో భారతీయ నెటిజన్ల నుంచి మంచి స్పందన లభించింది.

### దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది..
# కానీ.. మంత్రి నిర్మలా సీతారామన్

ఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఇవాళ జరిగిన ‘మైండ్‌మైన్ సమ్మిట్ 2026’లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. “మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ, మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి” అని అన్నారు. కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. “పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదు. వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరి” అని ఆమె పేర్కొన్నారు. అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని అన్నారు.

ఎల్ నినోపై హెచ్చరిక

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంపై కేంద్ర మంత్రి కీలక హెచ్చరిక చేశారు. దీని కారణంగా రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం అందుకు సిద్ధమవుతోందని తెలిపారు. “కొన్ని ప్రాంతాలు పొడిగా ఉండొచ్చు, మరికొన్ని చోట్ల అధిక వర్షాలు కురవొచ్చు. ఇది ఏడాది పొడవునా ఆందోళన కలిగించే అంశం. అయితే, ఈసారి ఎల్ నినో కారణంగా బలహీనమైన రుతుపవనాలకు మేం సిద్ధమవుతున్నాం” అని నిర్మల వివరించారు. కోవిడ్–19 మహమ్మారి అనంతర ప్రభావాలు ఇంకా ప్రణాళికలను ప్రభావితం చేస్తున్నప్పటికీ, పెద్ద అంతరాయాలు ఏవీ ఊహించడం లేదని ఆమె తెలిపారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విధానాలను మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.

### విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలని
# పార్టీ శ్రేణులకు పిలుపు

అమరావతి: దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో చర్చనీయాంశమైన ‘కాక్రోచ్ జనతా పార్టీ’ ఉద్యమంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. ఢిల్లీలో జనసేన పార్టీ నిర్వహించిన ‘సేన ప్రస్థానం–జాతీయ సమైక్యత కోసం’ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న శక్తులను తక్కువ అంచనా వేయకూడదని, అవి బలమైన ప్రభావాన్ని చూపగలవని సుమతీ శతకాన్ని ఉటంకిస్తూ వ్యాఖ్యానించారు. దేశంలో అవినీతి, నిరుద్యోగం, విద్యావ్యవస్థలోని లోపాలను నిరసిస్తూ యువత సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన ఉద్యమమే ‘కాక్రోచ్ జనతా పార్టీ’. ఈ పేరుతో పలుచోట్ల నిరసనలు కూడా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, “సుమతీ శతకంలో చెప్పినట్లు బలమైన సర్పం కూడా చలిచీమల చేతిలో చిక్కి చనిపోతుంది. ఈ మధ్య కాలంలో పుట్టుకొచ్చిన కాక్రోచ్ పార్టీని చూడగానే నాకు సుమతీ శతకం గుర్తొచ్చింది” అని అన్నారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే శక్తులు సిద్ధంగా ఉన్నాయని, అటువంటి విభజనవాద ఆలోచనల్లో చిక్కుకోకూడదనే ఉద్దేశంతోనే ఢిల్లీలో సమావేశమయ్యామని పవన్ తెలిపారు. కోట్ల మంది కలిస్తే మంచి లేదా చెడు ఏదైనా బలమైన ప్రభావాన్ని చూపించగలరని పేర్కొన్నారు. విభజనవాదాన్ని సృష్టిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో మనం అందులో భాగస్వాములం కాకుండా, ఐక్యంగా ఎదురొడ్డి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ స్ఫూర్తికి సాలార్‌జంగ్ మ్యూజియం ప్రతీక

హైదరాబాద్ : హైదరాబాద్ నగర స్ఫూర్తికి, సాంస్కృతిక సామరస్యానికి సాలార్‌జంగ్ మ్యూజియం నిలువెత్తు నిదర్శనమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మ్యూజియం 75వ వార్షికోత్సవం, సాలార్‌జంగ్–III, 137వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. విభిన్న సంస్కృతులు, విశ్వాసాలకు నిలయంగా ఉన్న ఈ మ్యూజియం అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. సాలార్‌జంగ్ మ్యూజియం వివిధ సంస్కృతుల మధ్య సామరస్యానికి ప్రతీక అని, ఇది ఒక అపురూపమైన జాతీయ సంపద అని అభివర్ణించారు. జూన్ 14 నుంచి 21 వరకు వారం రోజుల పాటు నిర్వహించే ప్లాటినం జూబ్లీ వేడుకల ద్వారా మ్యూజియం విశిష్టతను ప్రపంచవ్యాప్తంగా మరింత చాటిచెప్పేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సాలార్‌జంగ్–IIIగా ప్రసిద్ధి చెందిన మీర్ యూసుఫ్ అలీ ఖాన్ ఒక్కరే సేకరించిన అరుదైన కళాఖండాలతో ఈ మ్యూజియం ఏర్పాటైంది. 1951లో మూసీ నది ఒడ్డున ప్రారంభమైన ఈ మ్యూజియం, నేడు దేశంలోని అతిపెద్ద మ్యూజియంలలో ఒకటిగా గుర్తింపు పొందింది. భారత ప్రభుత్వం దీనిని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా గుర్తించింది. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

### దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు..
# కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు

ఢిల్లీ: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం ‘ఎక్స్’ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్‌రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం కిషన్‌రెడ్డి సేవలను ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగాల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం ఆయన చేస్తున్న కృషి దేశ పురోగతికి దోహదపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు కూడా కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### ఇరాన్ నిధులపై ట్రంప్ మెలిక..
# రూ.లక్ష కోట్ల నిధులపై వీడని ప్రతిష్టంభన

ఢిల్లీ: పశ్చిమ ఆసియాలో మూడు నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు ఫలించి, ఇరు దేశాలు ఈ ఒప్పందానికి అంగీకరించాయి. ఈ నెల 19న స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాల ప్రతినిధులు ఈ శాంతి పత్రాలపై అధికారికంగా సంతకాలు చేయనున్నారు. ఈ ఒప్పందం ఖరారైన వెంటనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హర్మూజ్ జలసంధిపై ఉన్న నౌకాదళ ఆంక్షలను తక్షణమే ఎత్తివేస్తున్నట్లు ‘ట్రూత్ సోషల్’ వేదికగా వెల్లడించారు. “ఇరాన్‌తో ఒప్పందం పూర్తయింది. ప్రపంచ దేశాల నౌకలు.. మీ ఇంజన్లు స్టార్ట్ చేయండి” అంటూ చమురు సరఫరాను పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. ఈ ఒప్పందం ప్రకారం, లెబనాన్‌తో సహా అన్ని సరిహద్దుల్లో తక్షణ కాల్పుల విరమణ అమలులోకి వస్తుంది. అయితే, ఈ ఒప్పందం పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు ఇరాన్‌కు చెందిన నిధుల విడుదల అంశం కీలకంగా మారింది. అమెరికా ఆంక్షల కారణంగా వివిధ దేశాల్లో నిలిచిపోయిన 12 బిలియన్ డాలర్ల (సుమారు రూ. లక్ష కోట్లు) నిధులను చర్చలకు ముందే విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్‌ను ట్రంప్ తోసిపుచ్చారు. ఒప్పందంలోని నిబంధనలను ఇరాన్ అమలు చేసిన తర్వాతే, పనితీరు ఆధారంగా విడతల వారీగా మానవతా దృక్పథంతో నిధులను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అణు ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే మళ్లీ దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ శాంతి ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. స్విట్జర్లాండ్‌లో జరిగే ఈ సమావేశం పశ్చిమాసియాలో శాంతి స్థాపన దిశగా కీలక ముందడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమరావతిలో సింగపూర్ వర్సిటీ... విద్యారంగంలో ముందడుగు

ఉన్నత స్థాయి ప్రతినిధులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

**ఏపీలో ఏఐ, డిజిటల్ విప్లవం... గూగుల్‌తో భాగస్వామ్యం**

ముందుగా గూగుల్ క్లౌడ్ ఆసియా–పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా అభివృద్ధి చేసే అంశంపై ఇరువురు ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు వీలుగా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ఏఐ టెక్నాలజీని వినియోగించుకోవడంలో సహకరించాలని చంద్రబాబు గూగుల్ క్లౌడ్‌ను కోరారు. గతంలో తాను ప్రవేశపెట్టిన రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్‌టీజీఎస్) వ్యవస్థను ఆధునిక క్లౌడ్ టెక్నాలజీలతో మరింత శక్తివంతం చేయడంపై చర్చించారు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీలలో భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో గూగుల్ సహకారంతో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో సాధించిన విజయాలను వివరిస్తూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న ‘సంజీవని’ ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని గూగుల్‌ను ఆహ్వానించారు.

**అమరావతిలో సింగపూర్ వర్సిటీ...**

**విద్యారంగంలో ముందడుగు**

అనంతరం, సింగపూర్ జాతీయ విశ్వవిద్యాలయం (ఎన్‌యూఎస్) ప్రెసిడెంట్ టాన్ ఎంగ్ చేయ్‌తో, ఆయన బృందంతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిని ప్రపంచ స్థాయి విద్యా కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా అమరావతిలో ఎన్‌యూఎస్ అంతర్జాతీయ బ్రాంచ్ లేదా శాటిలైట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలు రాజధాని ప్రాంతంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయని గుర్తుచేశారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీలో ప్రపంచ స్థాయి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు సాంకేతిక, పరిశోధన సహకారాన్ని అందించాలని ఎన్‌యూఎస్‌ను కోరారు. అలాగే, గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షించేలా సరికొత్త విధానాల రూపకల్పనలో ఎన్‌యూఎస్‌కు చెందిన పాలసీ ఇనిస్టిట్యూట్ సహకారం తీసుకోవాలని ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా ఎన్‌యూఎస్ ప్రతినిధులు అమరావతి నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో అమరావతి మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో తమ భాగస్వామ్యాన్ని పలువురు ప్రొఫెసర్లు గుర్తు చేసుకున్నారు. అమరావతిలో క్యాంపస్ ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి ప్రతిపాదనపై తమ బోర్డులో చర్చిస్తామని ఎన్‌యూఎస్ ప్రెసిడెంట్ టాన్ ఎంగ్ చేయ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశాలతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చంద్రబాబు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోంది

మొదటి పేజి తరువాయి

ఐఆర్‌ఎఫ్‌సీ రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున అంతా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. కానీ, కిషన్‌రెడ్డి తన సహచర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. రుణం మంజూర్ కాకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. జపాన్ నుంచి నిధులు కూడా వచ్చాయని రేవంత్ తెలిపారు. కానీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజకీయంగా నష్టం జరుగుతందనే కుట్ర పన్నుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసే మెంట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాలపై కేంద్రాన్ని అడిగితే.. కింద సమస్యలు ఉన్నాయని తెలిపినట్లు వెల్లడించారు. మెట్‌ంరో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలిన , అంతా మేమే భరిస్తా, కేవలం ఎన్‌ఓసీ ఇవ్వండి కేంద్రం భాగస్వామ్యం లేకుండా నిర్మిస్తామన్నాం. సమస్యలపై చర్చిద్దామంటే కిషన్‌రెడ్డి సమయం ఇవ్వట్లేదని రేవంత్ అన్నారు. ఆయనపై ఎలాంటి కోపం లేదని తెలిపారు. కేవలం ఆయన నుంచి సహకారం మాత్రమే కోరుకుంటున్నానన్నారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతి, నిధులు ఇచ్చారని, విశాఖ మెట్రో నిర్మాణానికి కూడా అనుమతుల ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, హైదరాబాద్ మెట్రోకు నిధులతో అనుమతులూ లేవని విమర్శించారు. అక్కడే వివక్ష ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని ఆరోపించారు. కేసీఆర్‌కు కిషన్ రెడ్డి లొంగిపోయారని రేవంత్ ఆరోపించారు. ఆయనకు అంత తెలివిలేదంటూ ఘాటు విమర్శలు చేశారు. కేటీఆర్ చెప్పినట్లు నడుచుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన డైరెక్షన్‌లోనే కిషన్‌రెడ్డి వెళ్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మెట్రో నిర్మాణాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించలేదన్నారు. ఇప్పుడు దాన్ని సరిచేసుకుంటామంటే వివిధ రకాలుగా అడ్డు తగులుతున్నారని పేర్కొన్నారు.

### పశ్చిమాసియాలో శాంతికి మార్గం..
# అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఒప్పందం అమలుతో పశ్చిమాసియాలో తిరిగి శాంతి, స్థిరత్వం నెలకొంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్లను తీవ్రంగా కుదిపేసి, విస్తృత యుద్ధ భయాలకు కారణమైన ఈ వివాదం ముగింపు దిశగా సాగడం ఒక ముఖ్యమైన పరిణామం. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందం పూర్తయినట్టు ప్రకటన చేశారు. చరిత్రాత్మక దౌత్య విజయంగా అభివర్ణిస్తూ, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని ముగించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుందని తెలిపారు. “ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! హర్మూజ్ జలసంధిని టోల్ లేకుండా తిరిగి తెరిచేందుకు నేను పూర్తి అధికారం ఇస్తున్నాను. అదే సమయంలో అమెరికా నౌకా దిగ్బంధనాన్ని తక్షణమే తొలగించాలని ఆదేశిస్తున్నాను. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లు ప్రారంభించండి” అని ట్రంప్ తన ‘ట్రూత్ సోషల్’ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఒప్పందంపై ప్రధాని మోదీ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. “ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక అంతరాయానికి, అనేక దేశాల్లో ప్రాణనష్టానికి కారణమైన పశ్చిమాసియా వివాదానికి ముగింపు పలికేందుకు అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన అవగాహనను నేను స్వాగతిస్తున్నాను. ఈ ఒప్పందం అమలుతో ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరించడంతో పాటు నౌకాయాన స్వేచ్ఛ, వాణిజ్యం సజావుగా సాగుతాయని భారత్ ఆశిస్తోంది. మిగిలిన అంశాలపై కూడా చర్చలు జరిగి, సుస్థిరమైన తుది ఒప్పందం కుదురుతుందని ఎదురుచూస్తున్నాం” అని పేర్కొన్నారు. మరో పోస్టులో ట్రంప్ ఈ ఒప్పందాన్ని చారిత్రక విజయంగా అభివర్ణించారు. “ఈ గొప్ప ఒప్పందం మొత్తం ప్రాంతానికి శాంతి, భద్రతను తెస్తుంది. గతంలో ఎందరో అధ్యక్షులు ఇరాన్‌తో శాంతి నెలకొల్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ ప్రాంత నాయకులు, నిజమైన శాంతిని సాధించడంలో సహాయపడగల అధ్యక్షుడిని మొదటిసారి కనుగొన్నారు” అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంపై శుక్రవారం అధికారికంగా సంతకాలు జరుగుతాయని, జలమార్గంలోని మైన్‌లను తొలగించే ప్రక్రియతో పాటే జలసంధిని తిరిగి తెరుస్తారని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ట్రంప్ వెల్లడించలేదు. వైట్ హౌస్ నుంచి కూడా అధికారికంగా ఎలాంటి పత్రాలు విడుదల కాలేదు. ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా విధించిన ఆంక్షల వంటి దీర్ఘకాలిక సమస్యలపై ట్రంప్ తన పోస్టులలో ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం గమనార్హం. ప్రస్తుతానికి మాత్రం హోర్ముజ్ జలసంధి ద్వారా వాణిజ్య నౌకల స్వేచ్ఛాయుత రవాణాను పునరుద్ధరించడమే ఈ ఒప్పందం తక్షణ లక్ష్యంగా కనిపిస్తోంది.

### అధికారులపై సీఎం రేవంత్ ఫైర్..
# అవసరమైతే నేనూ రోడ్లపైకి వస్తా!

హైదరాబాద్: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, ప్రకృతి విపత్తుల నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఆయన ఆదేశించారు. జూన్ 1న నిర్వహించిన సమీక్షలో ముందస్తు సూచనలు జారీ చేసినప్పటికీ, జూన్ 9న కురిసిన వర్షం సమయంలో అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించారని, శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించిందని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాలు కురిసే సమయంలో జీహెచ్ఎంసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ రోడ్లపైనే ఉండి విధులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. “అవసరమైతే నేనూ స్వయంగా క్షేత్రస్థాయిలోకి వస్తాను. ట్రాఫిక్ సమస్యలు లేదా వరదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని” ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగంలో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, ఈ సమీక్షా సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

### రాష్ట్రంలో యూఎన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్
# ఏర్పాటుకు ప్రతిపాదన

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ పట్టణాల సుస్థిర అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో యూఎన్ హాబిటాట్ ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్’ను ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రతిపాదించారు. వాతావరణ మార్పుల నుంచి తీరప్రాంత నగరాలను కాపాడేందుకు ఉద్దేశించిన ‘రైజప్’ కార్యక్రమాన్ని ఏపీలో అమలు చేయాలని సీఎం సూచించారు. పట్టణాల్లో మురికివాడల అభివృద్ధికి పార్టిసిపేటరీ స్లమ్ అప్‌గ్రేడింగ్ ప్రోగ్రాం (పీఎస్‌యూపీ), వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో అర్బన్ రాస్తా ఫ్రేమ్‌వర్క్‌ను సంయుక్తంగా అమలు చేయడంపై చర్చించారు. 2028 నాటికి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా ఒక టైమ్‌లైన్‌తో కూడిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకోవాలని చంద్రబాబు అన్నారు. మున్సిపల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, వాల్యూ క్యాప్చర్ ఫైనాన్సింగ్ వంటి పద్ధతుల ద్వారా స్థానిక ఆదాయ వనరులను పెంచడం, అంతర్జాతీయ వాతావరణ నిధుల సమీకరణ వంటి అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనలపై యూఎన్ హాబిటాట్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఏపీతో సంపూర్ణ భాగస్వామ్యానికి వారు సుముఖత వ్యక్తం చేశారు.

## యూపీలో ‘ఇండియా’ కూటమిలో ఎంఐఎం చిచ్చు.. భిన్నస్వరాలు

సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్‌ల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీని ఎదుర్కొనేందుకు ఐక్యంగా సాగాలని భావిస్తున్న ఈ కూటమిలో తాజా పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. ఎంఐఎంతో పొత్తుపై ఎస్పీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు రామ్ గోపాల్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. బీజేపీని ఓడించేందుకు కృషి చేసే ఏ శక్తినైనా తాము స్వాగతిస్తామని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ మాత్రం దీనికి భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఒకవైపు మతతత్వాన్ని వ్యతిరేకిస్తూనే, మరోవైపు అదే తరహా రాజకీయాలు చేసే వారితో చేతులు కలపడం సాధ్యంకాదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానమే తీసుకుంటుంది” అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీని అధికారం నుంచి దూరం చేసేందుకు తాము ‘ఇండియా’ కూటమిలో చేరడానికి సిద్ధంగా ఉన్నామని అసదుద్దీన్ ఒవైసీ ఇప్పటికే ప్రకటించారు. అయితే, కూటమిలో తమకు సముచిత గౌరవం, సమాన హోదా కల్పించాలని ఆయన షరతు విధించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ–కాంగ్రెస్ కూటమి ఆశాజనక ఫలితాలను సాధించింది. అయితే, 2027 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఒంటరిగా బరిలోకి దిగితే బీజేపీ వ్యతిరేక ఓట్లు, ముఖ్యంగా ముస్లిం ఓటు బ్యాంకు చీలిపోయి అంతిమంగా బీజేపీకే లాభం చేకూరుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే క్రమంలో పటిష్ఠమైన ఐక్య కూటమిని నిర్మించడంలో విపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లకు ఈ భిన్నాభిప్రాయాలు నిదర్శనం.

## 33 ఏళ్లలో తొలిసారి.. స్లోవేకియా గడ్డపై భారత ప్రధాని

ఢిల్లీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఐరోపా పర్యటనలో భాగంగా ఒక చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించారు. 33 ఏళ్లలో తొలిసారిగా ఒక భారత ప్రధాని స్లోవేకియాలో అడుగుపెట్టారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఆదివారం ఆయన స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావా చేరుకున్నారు. స్లోవేకియాకు 1993లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే మొదటిసారి. బ్రాటిస్లావా విమానాశ్రయంలో ప్రధాని మోదీకి స్లోవేకియా విదేశాంగ మంత్రి జురాజ్ బ్లానార్ సంప్రదాయబద్ధంగా ‘బ్రెడ్ అండ్ సాల్ట్’తో ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటన భారత్–స్లోవేకియా సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ ‘ఎక్స్’ వేదికగా ఆశాభావం వ్యక్తం చేశారు. స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, ప్రధాని రాబర్ట్ ఫికోలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరపడంతో పాటు, అక్కడి అగ్రశ్రేణి వ్యాపారవేత్తలతో కూడా సమావేశం కానున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , రక్షణ, ఆటోమొబైల్, క్లీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ వంటి రంగాల్లో సహకారాన్ని విస్తరించుకోవడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య 1.6 బిలియన్ యూరోల వాణిజ్యం ఉంది. భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల నేపథ్యంలో ఈయూ, నాటో సభ్యదేశమైన స్లోవేకియాతో బంధం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# పెట్టుబడులకు భారత్ స్వర్గధామం..

అమరావతి: ఏపీలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నేడు సింగపూర్‌లోని భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని, ఇక్కడి కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని చంద్రబాబు కోరారు. భారతదేశానికి, సింగపూర్‌కు మధ్య ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను ఈ సందర్భంగా హై కమిషనర్ అంబులే ముఖ్యమంత్రికి వివరించారు. ఈ భేటీలో చంద్రబాబు మాట్లాడుతూ.. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. షిప్ బిల్డింగ్, సివిల్ ఏవియేషన్‌లో ఎంఆర్‌ఓ (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్హాల్) కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కూడా రాష్ట్రం అనుకూలంగా ఉందని వివరించారు. ఏపీలో 20 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారని, ప్రపంచ స్థాయి నాణ్యతతో హార్టికల్చర్ ఉత్పత్తులను పండిస్తున్నారని, వీటి ఎగుమతులకు మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగపూర్ టెక్నాలజీ రంగ అవసరాలు తీర్చగల నైపుణ్యం ఏపీ యువతకు ఉందని, రోబోటిక్స్, మెడికల్ డివైసెస్ రంగాల్లో సహకారం అందించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని చంద్రబాబు ప్రశంసించారు. పెట్టుబడులతోనే సంపద సృష్టి, ఉద్యోగ కల్పన సాధ్యమని, భారతదేశాన్ని నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని పనిచేస్తున్నారని కొనియాడారు. ఒకప్పుడు ‘హిందూ గ్రోత్ రేట్’ అంటూ 1–2 శాతం వృద్ధిని హేళన చేసేవారని, కానీ ఇప్పుడు ప్రధాని మోదీ విధానాలతో పరిస్థితి పూర్తిగా మారిందని అన్నారు. ఆయన చొరవతోనే కియా, ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి వచ్చాయని గుర్తుచేశారు. అనంతరం సింగపూర్‌లోని స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, హై కమిషనర్ శిల్పక్ అంబులే కూడా పాల్గొన్నారు. భారత్ ఇప్పుడు నిద్రపోతున్న దేశం కాదని, సంస్కరణలతో దూసుకుపోతున్న అతిపెద్ద ఆర్థిక శక్తి అని చంద్రబాబు స్పష్టం చేశారు. ‘వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్’ విధానంతో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని, భూ సమీకరణ ద్వారా అమరావతి వంటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. వెంచర్ కాపిటలిస్టులు రాష్ట్రంలోని స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

### ఢిల్లీ మెడలు వంచుతామంటారు..
## ఇక్కడికొచ్చి సైలెంట్ అవుతారు: పవన్ చురకలు

అమరావతి: జనసేన పార్టీ ఢిల్లీ వేదికగా ‘జనసేన ప్రస్థానం–జాతీయ సమగ్రత కోసం’ అనే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, అధికారం కోసం తాను పార్టీ పెట్టలేదని, దేశ సమగ్రతను కాపాడటమే జనసేన ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ పన్నెండేళ్లలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశామని పవన్ గుర్తుచేశారు. కొన్ని పార్టీలు కేవలం తమ మనుగడ కోసం దేశ సమగ్రతను పణంగా పెడుతున్నాయని ఆరోపించారు. దేశ స్ఫూర్తిని ప్రతి తరం ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటుపై తన వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. తాను తెలంగాణ ఏర్పాటును ఎన్నడూ వ్యతిరేకించలేదని, కాంగ్రెస్ పార్టీ ఏపీని విభజించిన తీరుపైనే ఆనాడు ఆవేదన వ్యక్తం చేశానని వివరించారు. విభజన జరిగిన తీరు రెండు రాష్ట్రాల మధ్య అసంతృప్తిని, అశాంతిని మిగిల్చిందని, ఆస్తుల పంపకాల వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని పవన్ వ్యాఖ్యానించారు. “ఢిల్లీకి వచ్చి మెడలు వంచుతామని మాట్లాడే నాయకులు ఇక్కడికి రాగానే మౌనంగా ఉండిపోతారు” అని ఆయన అన్నారు.

## మెట్రో ఫేజ్-2ను అడ్డుకుంది ఆ ముగ్గురే: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్‌అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. “రూ.30వేల కోట్ల ఎల్‌అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్‌అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదు. ఐఆర్‌ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా? కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్–2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్–2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం” అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

మంగళవారం -16- జూన్- 2026

## గుప్తనిధుల వేట: ఆలయంలో దుండగుల తవ్వకాలు..



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15 ( లోకల్ గైడ్)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు మండలం ర్యాలంపాడు గ్రామానికి పోయే తుంగభద్ర బ్రిడ్జి ప్రక్కన ఒక ప్రాచీన శివాలయం గుప్త నిధుల దుండగుల కారణంగా విధ్వంసానికి గురైంది. తుంగభద్రా నది బ్రిడ్జి ప్రక్కన ఉన్న ఈ శివాలయంలో గుప్తనిధుల కొరకు రాత్రిపూట దుండగులు తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి జరిగిన ఈ దుశ్చర్య వెలుగులోకి వచ్చింది. గర్భగుడిలో మరియు ఆలయ ఆవరణలో తవ్వకాలు చేపట్టినట్లు తెలుస్తుంది. గర్భగుడిలోని విగ్రహాలను ధ్వంసం చేసి వెలుపల వేసిన దుండగులు, లోపల గొయ్యి తవ్వారు. ఇక్కడి పాడుబడిన పురాతన శివాలయంలో గుప్తనిధులు కొరకు వేటగాళ్లు ఆశతో ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు.స్థానికుల ఆవేదన"గ్రామానికి అలనాటి వైభవాన్ని చాటి చెప్పే గుడిని దుండగులు తవ్విపోస్తున్నారు" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..పురావస్తు శాఖ అధికారులు స్పందించి, పురాతన ఆలయాలను కాపాడాలని స్థానికులను కోరుతున్నారు. గుప్తనిధుల వేటకు పాల్పడే వారిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానికులుకోరుతున్నారు.



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



లోకల్ గైడ్' ఖమ్మం.....ప్రజా భవన్ లో భట్టి విక్రమార్క ను కలిసి శాలువా కప్పి పూలబోకెతో శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు తుమ్మల మరియు ఉత్తమ్ కుమార్ రెడ్డి ....ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచిన భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించిన మంత్రి తుమ్మల

## సత్తుపల్లి నియోజకవర్గం పట్టణం, ఎన్టీఆర్ కాలనీ, బడి బాట కార్యక్రమం లో



లోకల్ గైడ్ ' సత్తుపల్లి సత్తుపల్లి పట్టణం, ఎన్టీఆర్ నగర్,గ్రాూ స్కూల్ లో బడి బాట కార్యక్రమం ను ప్రారంభించి, విద్యార్థిని, విద్యార్థుల కు పుస్తకాలు పంపిణి చేసిన..... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి విద్యా, వైద్యం, వ్యవసాయం కు మొదటి ప్రాధాన్యత ఇస్తూన్నారు .. మీూా రాగమయి దయానంద్ మేము సత్తుపల్లి నియోజకవర్గం లో గెలిచిన నాటి నుండి పాఠశాల లు, కాలేజీ లు, హాస్టల్స్ లు పరిశీలిస్టు ఉపాధ్యాయులు, విద్యార్థుల కు సమయం కేటాయిస్తూ ప్రభుత్వ సహాయం కాకుండా మా ఆషా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.... మీూా రాగమయి దయానంద్ పాఠశాల లు తెరిచిన రోజు నుండే విద్యార్థుల కు బుక్స్, పుస్తకాలు, యూనిఫామ్ లు అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి .. మీూా చదువు అన్నా చదువు కునే వారు అన్న మాకు ఎంతో ఇష్టం.... ఈరోజు మనం చదువుకున్న చదువు రేపటి మన కుటుంబం ను, సమాజం ను కాపాడుతుంది... చదువే రేపటి మన ఆస్థి, గౌరవం, జీవితం ..మీూా రాగమయి దయానంద్ .విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం అన్ని విధాలా కష్ట పడుతున్న ప్రిన్సిపాల్స్ కు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన .... మీూా రాగమయి దయానంద్ డాక్టర్ మట్టా దయానంద్ అల్పాహారం, పాలు కూడా అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కు ధన్యవాదములు తెలియజేసిన ....మీూా రాగమయి దయానంద్ డాక్టర్ మట్టా దయానంద్ . చిన్నారులను అందరిని ప్రభుత్వ పాఠశాల లో చేర్పించండి అని పిలుపునిచ్చిన... మీూా రాగమయి గారు, డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో వీజూా రాజేశ్వర్ రావు, ప్రిన్సిపల్ రామ్మోహన్, మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ూావీజ చైర్మన్ దోమ ఆనంద్, బజూం స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్, ఎన్టీఆర్ నగర్ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,కౌన్సిలర్స్ శరత్ చంద్ర, జగ్గానాధం శ్రీను, నాసిమ షరీఫ్, విద్యార్థినీ విద్యార్థులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు....

## సత్తుపల్లి నియోజకవర్గం పట్టణం, ద్వారకాపూరి కాలనీ, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ..



లోకల్ గైడ్' సత్తుపల్లి సత్తుపల్లి పట్టణం, క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు శ్రీ మల్లు బట్టి విక్రమార్క గారి పుట్టినరోజు సందర్భంగా .. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో వారి పుట్టినరోజు వేడుక కార్యక్రమం, కేక్ కటింగ్ కాంగ్రెస్ శ్రేణులు తో ఘనంగా జరిగింది... ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ూావీజ చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కౌన్సిలర్స్,సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు,సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, అంబటి నాయకులు పాల్గొన్నారు....

## ఘనంగా 17 వ జాతీయ స్థాయి నాటిక పోటీలు

కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు ఈగ మల్లేశం....వెల్లడి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్): హన్మకొండ కాళోజీ కళా క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక కార్యక్రమానికి డా. కాజీపేట తిరుమలయ్య అధ్యక్షత వహించిన తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర టి.వి, నాటకరంగ అభివృద్ధి సంస్థ పరపతి సంఘం సభ్యుల సౌజన్యంతో 17 వ జాతీయ స్థాయి నాటిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు ఈగ మల్లేశం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లేశం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలుగు నాటకరంగం (రంగస్థలం) ఒకటిన్నర శతాబ్దాల కంటే ఎక్కువ ఘనమైన చరిత్రను, విశిష్టమైన సాంస్కృతిక వైభవాన్ని కలిగి ఉంది అన్నారు. సమాజంలోని అజ్ఞానాన్ని, అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల్లో చైతన్యం తేవడానికి తెలుగు నాటకాలు ఎంతో దోహద పడతాయని వారు ఈ సందర్భంగా తెలిపారు.నేడు సినిమా, టెలివిజన్, డిజిటల్ మీడియాల హడావుడిలో నాటకరంగం కొంత ఆదరణ కోల్పోయినప్పటికీ, నంది నాటకోత్సవాలు, వివిధ పరిషత్ నాటక పోటీల ద్వారా ప్రభుత్వాలు, నాటక ప్రేమికులు దీనిని బ్రతికించుకోవడానికి కృషి చేస్తున్నారని వారు కొనియాడారు.నాటక రంగం అనేది తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించే పురాతన కళ. గ్రామీణ ప్రాంతాలలో, ఉత్సవాల సమయాల్లో ఈ నాటకాలు వినోదంతో పాటు సందేశాన్ని ఇస్తాయని వారు పేర్కొన్నారు.నేటి సమాజంలో యువతి యువకులు గ్రాఫిక్స్ మాయలో పడి చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని ఇలాంటి రంగస్థల నాటకాల ద్వారా ప్రజల్ని సామాజికంగా ఉత్తేజ పరచడం ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఈగ మల్లేశం ని మెమోంటో తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన కళాకారులకు బహుమతులు, నగదు ప్రోత్సాహం అందజేశారు. నృత్య కళాకారులకు సర్టిఫికెట్ లు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గట్టు మహేష్ బాబు, నాగపూరి సంజయ్, శ్రీధర్, సదానందం, వెంపటి శ్రావణి, న్యాయ నిర్ణేతలు ప్రసాద్ రెడ్డి, చారి, షఫీ కళాకారులు, కళాభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పసి పిల్లల ప్రాణాలతో పసి బిడ్డల బడులతో

చెలగాటం ఆడుతున్న రేవంత్ సర్కార్

రాంమూర్తి పోలపల్లి బియర్ఎస్ రాష్ట్ర నాయకులు...వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):గత ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచిత విద్యలో భాగంగా 2014 లో 298 ఉన్న గురుకులాలను 1022 కు పెంచి, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు 146 ఉంటే వాటిని 737 కు పెంచి అదే విధంగా తెలంగాణ నేల మీద ఒక్క రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నిర్మించని గత ఉమ్మడి రాష్ట్రం. కెసిఆర్ 85 కళాశాలలు నిర్మించిన ఘనత కెసిఆర్ ది అదే విధంగా 2014 లో 29,268 ప్రభుత్వ పాఠశాలతో కెసిఆర్ చేతికి వస్తే 30,022 పాఠశాలకు పెంచి ప్రభుత్వం విద్య వ్యవస్థను పటిష్టం చేసి ప్రతి విద్యార్థికి సన్న బియ్యంతో అన్నం పెట్టి మంచి ఫుడ్ మెనూ పెట్టిన మంచి మనస్సు కెసిఆర్ ది అన్నారు.గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ టీడీపీ ప్రభుత్వాలు పురుగులు పట్టిన దొడ్డు బియ్యం, నీళ్ల చారు, ఇగ ఇందులో పప్పు ఎక్కడ ఉందో వడపోసిన దొరికే పరిస్థితి లేకుంటే ఇగ చారు పళ్లెంలో పోస్తే తూర్పుకు పోతే పడమరకు, ఉత్తరం దిక్కు పోస్తే దక్షిణం కొట్టుకు పోయే పరిస్థితి. ఇగ తిందాం అని బుక్క పట్టుకొని నోటి వరకు పోతే ముక్క వాసన ఇలాంటి దుర్భర జీవితాలు గడిపిన పరిస్థితులు చూసిన కెసిఆర్ అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో తెలంగాణ గురుకులాలు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు)లో అమలైన ఆహార మెనూ ఒక్క సారి చూడండి.ఉదయంపాలు ం బూస్ట్ఇడ్లీ, పూరీ, పొంగల్, ఖిచిడీ, పులిహోర, బొండా, చపాతీ వంటి బ్రేక్‌ఫాస్ట్ ఐటమ్స్ మారుస్తూ ఇచ్చేవారు. మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పప్పు / సాంబార్,కూర, కొండి గుడ్డు కొన్ని రోజులు నెయ్యి, పెరుగు, మజ్జిగ. రాత్రి భోజనంఅన్నం పప్పు లేదా కూరపెరుగు గుడ్డు కూర లేదా ఇతర ప్రోటీన్ ఆహారం. వారానికి / నెలకువారానికి 4 గుడ్లునెలకు 4 సార్లు చికెన్నెలకు 2 సార్లు మటన్సీజనల్ పండ్లు కొన్ని గురుకులాల్లో డ్రై ఫ్రూట్స్, ఖర్జూరాలు, ప్రత్యేక పోషకాహారం కూడా ఇచ్చేవారు. ఇలా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలను కాపాడుకుంటూ వస్తే ఇప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచినా వ్యవస్థ సర్వ నాశనం చెయ్యడమే కాకుండా పిల్లలకు విషాహారం పెట్టి ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం హయాంలోలెక్కలను మించి తెలంగాణ గురుకులాల్లో 100 మందికి పైగా పిల్లల ఆత్మహత్యలు, అనుమానస్పద మరణాలు, ఫుడ్ పాయిజన్, అనారోగ్య సమస్యలతో మరణించగా, ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలే అన్నారు. అంతే కాకుండా వేల మంది పిల్లలు ఫుడ్ పెయిజన్ కారణంగా ఆసుపత్రి పాలై అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.కానీ ఇప్పుడు సదువురాని ముఖ్యమంత్రి పైగా తానే విద్యాశాఖ మంత్రిగా ఆకునూరి మురళి సూచనలతో ఆకునూరి మురళి గన్నేరు ఆకులు నూరి రేవంత్ రెడ్డికి ఇస్తే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల,ఉపాధ్యాయుల నోట్లో చెవ్వుల్లో ముక్కుల్లో ఆ పసురుపోసి చంపేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఎందుకు సాక్షామే ఇప్పుడు 30,022 ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 23,000 ప్రభుత్వం పాఠశాలను మూసేవేసే నిర్ణయం తీసుకున్న రేవంత్ తుగ్లక్ ప్రభుత్వం పేద విద్యార్థుల, పేద ప్రజల ఉసురు తాకి పోతుంది.ఏమైనా అంటే ఇగ మేము యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కడుతున్నాం అని 11,600 కోట్లు కేటాయించం అని చెప్పుకుంటూ శంకుస్థాపనల వరకే ఉన్న వీటిని చూపిస్తూ అది అయ్యే ఎంతో కానిది ఎంతో ఒక వేల ఐన రెండు ముందు సంవత్సరాలు పడుతుంది అంతే కాకుండా ఈ స్కూలు విషయంలో కూడా అవినీతి చేసుకుంటూ 5% అధిక రేటు పెంచి టెండర్ చేస్తూ ప్రభుత్వం సొమ్మును లూటి చేస్తున్నారు. 80 కోట్లతో పూర్తి అయ్యే ప్రతి స్కూల్ 200 కోట్లకు పెంచి దంచుకుంటున్నారు ఈ నీతి లేని ప్రభుత్వం, ఇన్ని దుర్మార్గాలు కండ్ల ముందు చేస్తున్న ఈ రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా మూల్యం చెల్లించక తప్పదు అన్నారు.పసి పిల్లల ప్రాణాలతో పసి బిడ్డల బడులతో చెలగాటం ఆడుతున్న ఈ రేవంత్ హిట్లర్ పాలనకు రానున్న రోజుల్లో కర్రు కాల్చి చేతి గుర్తులకు ప్రజలే వాతాలు పెడుతరని అన్నారు.ఫోన్ నెంబర్ : 9307749999

# గద్వాలలో భారీ దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు: ఇద్దరు నిందితుల అరెస్ట్,

నగదుతో పాటు

60 తులలా వెండి,


9 తులాల బంగారం స్వాధీనం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (లోకల్ గైడ్)గద్వాల పట్టణంలో ఇటీవల జరిగిన ఒక భారీ దొంగతనం కేసును స్థానిక పోలీసులు అత్యంత ప్రతిభావంతంగా ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియా సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని ఒక తాళం వేసిన ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 7,000 నగదుతో పాటు 60 తులాల వెండి, 9 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

### జోరుగా తిరుగుతూ రెక్కీ.. ఆపై దొంగతనం:

పోలీసుల వివరాల ప్రకారం నిందితుల్లో ఒకరైన మహబూబ్ వెల్డింగ్ పని చేస్తుండగా, మరొకరు మేస్త్రీగా పని చేసేవారు. వీరిద్దరికీ




వచ్చే సంపాదన సరిపోకపోవడంతో విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు తెరలేపారు. ఈ క్రమంలో గద్వాల పట్టణంలోని భీమ్ నగర్ పరిసరాల్లో బైక్‌పై తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను గమనించారు. పథకం ప్రకారం జూన్ 10, 2026 ఉదయం సమయంలో ఒక తాళం వేసిన ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదును దొంగిలించారు. ఆ వస్తువులను అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తుండగా పోలీసులకు చిక్కారు.

### నిందితుడి వివరాలు:

1: మహబూబు (వయస్సు 19 సంవత్సరాలు), వృత్తి: వెల్డింగ్ పని, నివాసం: చెనుగోనిపల్లి గ్రామం, గద్వాల మండలం.స్వాధీనం చేసుకున్న సొత్తు:9 తులాల బంగారం (పొడవైన గొలుసు, మంగళసూత్రం, జంట జుంకాలు, చెవి రింగులు, సైడ్ ఇయర్ రింగ్స్, చిన్న పిల్లల ఉంగరం, పెద్ద ఉంగరం, ముక్కు పుల్ల).60 తులాల వెండి.రూ. 7,000 నగదు.దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ (బైక్).

### పోలీసుల చాకచక్యం -- ఎస్పీ అభినందనలు:

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీ కె. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ మరియు గద్వాల డీఎస్పీ గారి పర్యవేక్షణలో గద్వాల సిఐ శ్రీ శ్రీను, కళ్యాణ్ ఎస్సై ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సిసి కెమెరాల దృశ్యాలు, సాంకేతిక నైపుణ్యం ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు జూన్ 15, 2026 (ఈరోజు) ఉదయం గద్వాల పట్టణ శివారులోని చెనుగోనిపల్లి వెళ్లే రహదారి వద్ద బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం ఉదంతం వెలుగుచూసింది.కేసును కేవలం 5 రోజుల్లోనే కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన గద్వాల సిఐ శ్రీను, కళ్యాణ్ ఎస్సై, మరియు పోలీస్ సిబ్బంది (ఇంద్రయ్య, కిరణ్, రామకృష్ణ) లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం...

క్యాంపు కార్యాలయంలో 106 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్15(లోకల్ గైడ్ న్యూస్):ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 106 మంది లబ్ధిదారులకు రూ.1,06,12,296 విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల



వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థ వంతంగా అమలు చేస్తో ందన్నారు. మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.పశ్చిమ నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి నెల రెండు పర్యాయాలు సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని లేదా తమ డివిజన్లలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి మధ్యవర్తులు, దళారులను నమ్మవద్దని, ప్రతి పథకం పూర్తిగా ఉచితంగానే అమలు అవుతోందని స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఈ నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందడంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం అవసరమని తెలిపారు. ప్రజలు ఓటరు నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా పాల్గొనాలని కోరారు.పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరే వరకు ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు హనుమకొండ ఎమ్మార్వో, కాజీపేట ఎమ్మార్వో ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హుడా కాలనీలో హరితహారం కింద విస్తృతంగా మొక్కలు నాటాలి

-ప్రభుత్వ ఖాళీ స్థలాలను సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి..మిద్దెల మల్లారెడ్డి




శేరిలింగంపల్లి, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ సర్కిల్-48 పరిధిలోని మదీనాగూడ డివిజన్ హుడా కాలనీలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి, హరితహారం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, మియాపూర్ సర్కిల్-48కు వినతిపత్రం సమర్పించారు. హుడా కాలనీలో ప్రభుత్వానికి చెందిన అనేక ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటిని ఆక్రమణల బారిన పడకుండా కాపాడేందుకు చుట్టూ ప్రహరీ (కంచె) ఏర్పాటు చేసి హరితహారం కింద మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. మదీనాగూడ డివిజన్‌లోని హుడా కాలనీలో సర్వే నంబర్లు 366, 367 పరిధిలో హుడా కాలనీ అభివృద్ధి సమయంలో గ్రీన్ బెల్ట్ కోసం సుమారు 7 వేల చదరపు మీటర్ల స్థలాన్ని కేటాయించారని తెలిపారు. ఆ స్థలంలో విస్తృతంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడితే పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం, ఉష్ణోగ్రతల దృష్ట్యా ఆక్సిజన్‌ను అధికంగా విడుదల చేసే చెట్లను నాటడం అత్యంత అవసరమని మల్లారెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి, ఖాళీ ప్రభుత్వ స్థలాలను హరితవనాలుగా అభివృద్ధి చేయాలని ఆయన అధికారులను కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని మిద్దెల మల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేస్తే హరిత తెలంగాణ లక్ష్యం సాకారమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రూబిక్స్ క్యూబ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

-ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజిక సేవకులు మిరియాల ప్రీతమ్




చందానగర్, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ లోని డివైన్ హోమ్స్ క్లబ్ హౌస్‌లో క్రెసెండో ఆర్ట్స్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రూబిక్స్ క్యూబ్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పోటీలకు ప్రముఖ సామాజిక సేవకులు మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలలో సుమారు 70 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ మేధస్సు, ఏకాగ్రత, చురుకుదనం వేగాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..రూబిక్స్ క్యూబ్ వంటి మేధోపరమైన పోటీలు విద్యార్థులలో సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు తార్కిక ఆలోచన, సహనం, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధి చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి సృజనాత్మక, మేధోపరమైన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. పోటీలను సమర్థవంతంగా నిర్వహించిన టీచర్ హిమజని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు మిరియాల ప్రీతమ్ చేతుల మీదుగా ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, రాము, రజనీ, విజయలక్ష్మి, ఉదయ్, అరుణ, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా నిర్వాహకులు ముఖ్య అతిథి మిరియాల ప్రీతమ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి పోటీలను మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు

-ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష..ముద్దంగుల తిరుపతి


-ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష..ముద్దంగుల తిరుపతి




హైదరాబాద్, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మియాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, టీపీసీసీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,..ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న మల్లుభట్టి విక్రమార్క ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి విక్రమార్క సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ఈ సందర్భంగా ముద్దంగుల తిరుపతి మాట్లాడుతూ.. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందిన మల్లుభట్టి విక్రమార్క మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, యువత ఉపాధి, రైతుల సంక్షేమం వంటి అంశాలపై ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయమని అన్నారు. ఈ జన్మదిన వేడుకల సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత సమర్థవంతమైన పాలన అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని కోరుతూ మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోవిడ్-19 అంచనా నమూనాలపై పరిశోధనకు పీహెచ్.డీ.

-గీతం విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థి బందు ఉప్పలయ్యకు డాక్టరేట్ అర్హత




పఠాన్ చేరు, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత-గణాంక శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి బందు ఉప్పలయ్య డాక్టరేట్ (పీహెచ్.డీ.) పట్టాకు అర్హత సాధించారు. "కోవిడ్-19 వ్యాప్తి గతిశీలత అంచనా: వివిధ దేశాలలో కేసుల సరళి, మరణాల కోసం హైబ్రిడ్ గణాంక-యంత్ర అభ్యాస (స్టాటిస్టికల్ మెషిన్ లెర్నింగ్) విధానాలు" అనే అంశంపై ఆయన పరిశోధన నిర్వహించి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జున రెడ్డి మార్గదర్శకత్వం వహించారు. ఈ విషయాన్ని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వెల్లడించారు. సిద్ధాంత వ్యాసాన్ని ప్రొఫెసర్ రాధిక మామిడి మూల్యాంకనం చేయగా, మౌఖిక పరీక్ష (వైవా-వోస్)కు బాహ్య పరీక్షకురాలిగా వ్యవహరించినట్లు తెలిపారు. కోవిడ్-19 కేసుల ధోరణులు, మరణాల అంచనాలను మరింత కచ్చితంగా రూపొందించేందుకు గణాంక సాంకేతికతలను డీప్ లెర్నింగ్ పద్ధతులతో సమన్వయం చేసి అధునాతన ముందస్తు అంచనా నమూనాలను అభివృద్ధి చేయడంపై ఈ పరిశోధన ప్రధానంగా దృష్టి సారించింది. అధ్యయనంలో భాగంగా టగుచి పద్ధతితో ఆప్టిమైజ్ చేసిన అరోమా, వార్, గాసియన్ ప్రాసెస్ నమూనాలను లాంగ్ షార్ట్-టర్మ్ మెమరీ (లిస్ట్ మ్) నెట్‌వర్క్‌లతో అనుసంధానం చేసి వినూత్న హైబ్రిడ్ నమూనాలను రూపొందించారు. భారతదేశం, అమెరికా, ఫ్రాన్స్ దేశాలకు చెందిన కోవిడ్-19 మరణాల గణాంకాలను ఉపయోగించి నిర్వహించిన తులనాత్మక విశ్లేషణలో టెంపోరల్ కన్వల్యూషనల్ నెట్‌వర్క్ (టిసిఎన్) నమూనా అత్యధిక అంచనా కచ్చితత్వాన్ని సాధించినట్లు పరిశోధనలో వెల్లడైంది. ఇది సాంప్రదాయ గణాంక నమూనాల కంటే మెరుగైన ఫలితాలను అందించినట్లు తేలింది. ఈ పరిశోధన అంటువ్యాధుల వ్యాప్తి అంచనాలకు ఒక బలమైన, సాధారణీకరించదగిన శాస్త్రీయ చట్రాన్ని అందిస్తుందని పరిశోధకులు తెలిపారు. ప్రజారోగ్యం, పర్యావరణ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి రంగాలలో సమర్థవంతమైన నిర్ణయాల కోసం ఖచ్చితమైన అంచనాలు ఎంతో అవసరమని, ఈ పరిశోధన ఫలితాలు ఆయా రంగాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. డాక్టర్ బందు ఉప్పలయ్య పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించిన సందర్భంగా గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత-గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్‌తో పాటు పలువురు విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది ఆయనను అభినందించారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టి పర్యావరణాన్ని కాపాడాలి

-వారంతపు కూరగాయల సంతలకు శాశ్వత మార్కెట్ షెడ్లు ఏర్పాటు చేయాలి..బద్దం కొండల్ రెడ్డి






శేరిలింగంపల్లి, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి, మియాపూర్ సర్కిళ్ల పరిధిలోని వారంతపు కూరగాయల మార్కెట్లు, హోటళ్లు, టిఫిన్ సెంటర్ల వద్ద ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని మదర్ సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. కొండాపూర్, కొత్తగూడ, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, నల్లగండ్ల, చందానగర్, హుడా కాలనీ, మదీనాగూడ, మియాపూర్ తదితర ప్రాంతాలలో ప్లాస్టిక్ వినియోగం విస్తృతంగా జరుగుతోందని, దీని వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. పశువులు ప్లాస్టిక్ వ్యర్థాలను తిని ప్రాణాలు కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా వారాంతపు కూరగాయల సంతల కారణంగా ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల సమయంలో అంబులెన్స్‌ల రాకపోకలకు అంతరాయం, చోరీలు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. హుడా కాలనీలోని ఎంఎంటీఎస్ సమీపంలో ఉన్న ఖాళీ మార్కెట్ షెడ్లను కూరగాయల వ్యాపారులకు కేటాయించి, శాశ్వత మార్కెట్ సదుపాయాలు కల్పించాలని కోరారు. 2016 నుంచి మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో సుమారు 18 వేల జ్యూట్, గన్నీ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారులు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంఘాలతో కలిసి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్లాస్టిక్ రహిత మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బద్దం కొండల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మక్త మహబూబ్‌పేట్ చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకుడు మిద్దెల మల్లారెడ్డి







శేరిలింగంపల్లి, జూన్ 15 (లోకల్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్‌పేట్ లోని లక్ష్మీ వెంకటేశ్వర కాలనీలో చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ప్రజావాణిలో ఆయన ఫిర్యాదు సమర్పించారు. లక్ష్మీ వెంకటేశ్వర కాలనీలోని ప్లాట్ నెంబర్--19లో చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, దీనిపై గతంలో రెండు మూడు సార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా విచారణ జరపాలి" ఈ సందర్భంగా మిద్దెల మల్లారెడ్డి మాట్లాడుతూ..చెరువులు, వాటి పరిరక్షణ ప్రాంతాలలో నిర్మాణాలు చేపట్టడం పర్యావరణానికి, భవిష్యత్ తరాలకు ప్రమాదకరమని అన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్వయంగా ఈ అంశాన్ని పరిశీలించి, అక్రమ నిర్మాణాలను నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసిన అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రజా హక్కుల కోసం తాను నిరంతరం పోరాటం కొనసాగిస్తానని మిద్దెల మల్లారెడ్డి స్పష్టం చేశారు. ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# నూతన విద్యా సంవత్సరానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలను పెంపొందించాలి..లయన్ డాక్టర్ పొన్నాడ త్రిమూర్తులు



శేరిలింగంపల్లి, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జూన్ 15 నుండి ప్రారంభమవుతున్న 2026-27 విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ పొన్నాడ త్రిమూర్తులు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి కొత్త విద్యా సంవత్సరం విద్యార్థుల జీవితాలలో కొత్త ఆశలు, లక్ష్యాలు, అవకాశాలను తీసుకువస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రతతో విద్యను అభ్యసిస్తూ విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో ప్రతిభను చాటుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక బాధ్యతలను అర్థం చేసుకునేందుకు, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు పెంపొందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించాలి, ప్రతి పాఠశాల విజయవంతంగా, ప్రతి విద్యార్థి ప్రతిభావంతుడిగా ఎదగాలి, పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని లయన్ డాక్టర్ పొన్నాడ త్రిమూర్తులు కోరారు. ఆధునిక విద్యా విధానాలతో పాటు విలువల ఆధారిత విద్యను అందించడం ద్వారా ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత పాఠశాలలపై ఉందన్నారు. అలాగే తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధిపై నిరంతరం శ్రద్ధ చూపుతూ, వారి ప్రతిభను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల ప్రభావానికి దూరంగా ఉంటూ తమ లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం ప్రతి పాఠశాలకు విజయవంతంగా, ప్రతి విద్యార్థికి ఫలవంతంగా, ప్రతి ఉపాధ్యాయుడికి సంతృప్తికరంగా ఉండాలని ఆకాంక్షిస్తూ లయన్ డాక్టర్ పొన్నాడ త్రిమూర్తులు మరోసారి అందరికీ నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పాఠశాల ఫీజుల భారం.. తల్లిదండ్రులకు ఉరితాడుగా మారొద్దు!

-విద్యను వ్యాపారంగా కాకుండా సేవగా చూడాలి..ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తీసుకురావాలి

-2009 విద్యా చట్టం అమలు చేయాలి..బద్దం కొండల్ రెడ్డి






సైబరాబాద్, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను సేవా రంగంగా కాకుండా వ్యాపారంగా మార్చుకుంటున్నాయని, పెరుగుతున్న పాఠశాల ఫీజులు తల్లిదండ్రులకు తీవ్ర ఆర్థిక భారంగా మారుతున్నాయని పలువురు విద్యావేత్తలు, సామాజికవేత్తలు, తల్లిదండ్రుల సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ఫీజులను భారీగా పెంచడం వల్ల మధ్యతరగతి, పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అప్పులు చేయడం, బంగారం తాకట్టు పెట్టడం, ఇతర అవసరాలను తగ్గించుకోవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. విద్య కోసం సంపాదించిన మొత్తం ఆదాయంలో పెద్ద భాగాన్ని ఖర్చు చేయాల్సి రావడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. విద్య అనేది ప్రతి చిన్నారికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. అలాంటి విద్యను లాభార్జన సాధనంగా మార్చడం సమాజానికి మంచిది కాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని విద్యాసంస్థలు ట్యూషన్ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా, ఇతర ప్రత్యేక చార్జీల పేరుతో తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై నియంత్రణ తీసుకురావాలని, ఫీజుల నిర్ణయంలో పారదర్శకత ఉండేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రతి పాఠశాల ఫీజు నిర్మాణాన్ని ప్రభుత్వ పర్యవేక్షణలో ఉంచి, అనవసరంగా ఫీజులు పెంచే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి ఈ సమస్యపై ప్రత్యేకంగా స్పందించి, తల్లిదండ్రుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా, నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థి పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. పిల్లల భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉన్నందున విద్యారంగంలో సమతుల్యత, పారదర్శకత, సామాజిక బాధ్యత అత్యంత అవసరం. పాఠశాలల నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుంటూనే తల్లిదండ్రుల ఆర్థిక స్థితిగతులను కూడా పరిగణనలోకి తీసుకుని సముచిత ఫీజు విధానం అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. "పిల్లల విద్య తల్లిదండ్రులకు గుదిబండ కాకూడదు..విద్యను వ్యాపారంగా మార్చొద్దు..ఫీజుల దోపిడీకి చెక్ పెట్టండి..ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తీసుకురండి" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రుల నుంచి డిమాండ్ వ్యక్తమవుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యారంగంలో సంస్కరణలు చేపట్టి, విద్యార్థులు, తల్లిదండ్రు లకు ఊరటనివ్వాలని కోరుతున్నారు.

## వర్షాకాల సన్నద్ధతపై సైబరాబాద్ సీపీ సమీక్ష

-నీటి నిల్వలు, ట్రాఫిక్ సమస్యల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి : సీపీ డాక్టర్ ఎం.రమేష్




సైబరాబాద్, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా ఏర్పడే నీటి నిల్వలు, ట్రాఫిక్ అంతరాయాలు, చెట్లు కూలిపోవడం వంటి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సోమవారం జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్‌ల వారీగా వాటర్ లాగింగ్ పాయింట్ల పరిస్థితిని సీపీ సమీక్షించారు. వర్షాల సమయంలో నీటి నిల్వలు అధికంగా ఏర్పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వాతావరణ శాఖ జారీ చేసే వర్ష సూచనలను ముందుగానే పరిగణనలోకి తీసుకుని అవసరమైన ప్రాంతాలలో పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వాటర్ లాగింగ్ ప్రాంతాలలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో సమన్వయం కొనసాగిస్తూ అత్యవసర పరిస్థితులలో వేగంగా స్పందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాలు కురిసే రోజులలో లా అండ్ ఆర్డర్ ఎస్‌హెచ్‌వోలు అదనపు సిబ్బందిని మోహరించి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సీఎంసీ అధికారులతో కలిసి నీటి ప్రవాహ దిశలను గుర్తించి, నీరు వేగంగా వెళ్లేలా అవసరమైన చర్యలు చేపట్టి నీటి నిల్వలు తగ్గించే దిశగా పనిచేయాలని పేర్కొన్నారు. రోడ్లపై వాహనాలు నిలిచిపోవడం, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కొనసాగుతున్న రోడ్డు పనులు, పూర్తయిన పనుల స్థితిగతులను కూడా సమీక్షించారు. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద విధుల నిర్వహణ కోసం అధికారులకు స్పష్టమైన బాధ్యతలు కేటాయించాలని ఆదేశించారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలు సీఎంసీ, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఇతర సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీపీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హనుమంత రావు, చంద్రశేఖర్ రెడ్డితో పాటు ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు...



హైదరాబాద్ / హనుమకొండ ,జూన్15(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినం సందర్భంగా సోమవారం రోజున హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రగతిలో ఆయన నాయకత్వం మరింత స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు...

# రోడ్డు కోసం రోడెక్కిన పార్టీలు
## కోటకొండ నుంచి పేట వరకు పాదయాత్ర




నారాయణపేట జూన్ 15: అప్పక్ పల్లి -కోటకొండ -కోయిలకొండ మధ్యన అసంపూర్తిగా మిగిలిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్,సిపిఎం,బీఎస్పీ,టి ఆర్ ఎస్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం కోటకొండ నుంచి నారాయణపేట వర కు పాదయాత్ర నిర్వహించా రు. ఈ పాదయాత్ర కోటకొండ సెంటర్ లోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ప్రారంభ సభకు మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శ కె.కాశీనాథ్ అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం హన్మేష్ మాట్లాడుతూ. ఈ రోడ్డును పూర్తి చేయడంలో ప్రభుత్వంగా నిర్లక్ష్యం వహి స్తునందన్నారు.ఐదు సంవ త్సరాల క్రితం ప్రారంభించిన రోడ్డు ప్రభుత్వం మారిపోయి కొత్త ప్రభుత్వం వచ్చినా కూడా పూర్తి చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదనీ అన్నారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే జవాబు చెప్పాల్సి న అవసరం ఉంది అన్నారు. రోడ్డు అసంపూర్తిగా మిగిలి పోవడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులకు చదువులు కొనసాగించడం ఇబ్బందిగా ఉందనీ అన్నారు ఇక్కడ నుంచి మహబూబ్నగర్, నారాయణ పేట వెల్లె వ్యాపా రస్తులైన, విద్యార్థులైన వేరే ఉపాధి వెతుక్కునే యువకు లైన ఉద్యోగస్తులకైన చాలా ఇబ్బందిగా మారింది అన్నా రు ఆర్టీసీ వాళ్లు బస్సు నడ పాలి అంటే ఈ ప్రాంతం నుండి వచ్చే ఆదాయం కంటే బస్సు రిపేర్ కి ఎక్కువ ఖర్చు అవుతున్నది అందుకే బస్సు లు నడపడం లేదని అంటు న్నారు. ఏ ప్రాంతమైన అభి వృద్ధి చెందాలంటే ఆ ప్రాంతం లో రవాణా సౌకర్యాలు నీళ్లు ముఖ్యమైనవి కానీ ఇవి కల్పించడంలో గత ప్రభు త్వాలు నేటి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయనీ అన్నారు. గత అసెంబ్లీ ఎన్ని కల్లో అన్ని పార్టీలు రోడ్డు పూర్తి చేస్తామని హామీలు ఇచ్చాయి హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా కూడా వాటిని పూర్తి చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదు అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అయినా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ఎంపీ డీకే అరుణ అయినా ఈ రోడ్డుని పూర్తిచేసే అవకాశం ఉన్నది కానీ వాళ్లు నిర్లక్ష్యం గా ఉంటూ ప్రజలపై రాజకీ యాలు చేస్తున్నారనీ అన్నా రు. వాళ్లు చిత్తశుద్ధితో వెంట నే రోడ్డు పూర్తి చేసి ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. లేనిచో ఈ ప్రాంతం లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. అనంతరం జిల్లా కలె క్టర్ కు వినతి పత్రం సమర్పిం చారు.ఈ పాదయాత్రలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి, మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము, తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివ వీరన్న, జిల్లా అధ్యక్షులు కృష్ణ, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగల శ్రీనివాస్, మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు. కోటకొండా మాజీ ఎంపీటీసీ లు సునీత, సరళ, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు జయ, బోయిన్ పల్లి రాము, యాదగిరి, బి.నరసింహ పి.రామకృష్ణ, కొండ నరసిములు, చెన్నారెడ్డి, డివిజన్ నాయకులు హాజీ, ఎదిరింటి నర్సింలు, ప్రతాప్, వెంకట్రములు, అంజి, బాలకృష్ణ, ప్రశాంత్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో సంపర్క్ అభియాన్ నిర్వహించిన నామాజీ



నారాయణపేట జూన్ 15:ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ సుపరిపాలనకు 12 యేండ్ల పూర్తి చెసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమెరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సమాజ ప్రతిష్ఠిత వ్యక్తుల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భగంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలోపాల్గొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రం లో శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ తండ్రి జనసంఘ్ సభ్యులు, రామభక్తులు యజ్ఞ నారాయణపురోహిత్,ఎస్ఎస్ఎస్ సమాజ అధ్యక్షుడు దేవదత్ డగే పలువురు ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రధాని నరేంద్ర మోదీ విక్సిత్ భారత్ గురించి, కేంద్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని రాష్ట్రాలు సమానమనీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని ముందుకుతీసుకెళుతున్నారని అన్నారు.దేశ హితం కోసం దేశాన్ని విశ్వ గురుగా నిలబెట్టేందుకు ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సత్య రఘుపాల్ మిడియా కన్వినార్ కిరణ్ పాల్గొన్నారు.

## తల్లి తండ్రులు దైవస్వ రూపులు జడ్జి వింధ్యా నాయక్.




నారాయణపేట జూన్ 15: తల్లిదండ్రులు దైవ స్వరూపాలనీ నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు.తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులను వారి పిల్లలు గౌరవించాలని, తల్లిదండ్రులు భగవత్ స్వరూపులని, వారిని సేవించుకోవడం మన అదృష్టమని తెలిపారు. నేటి సమాజంలో ఉమ్మడి కుటుం బ వ్యవస్థకు ప్రాముఖ్యత తగ్గిపోతుందని ఉమ్మడి కుటుంబానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు, కానీ ఈ రోజుల్లో అందరూ ఉమ్మడి కుటుంబా నికి దూరమవుతున్నారని తెలిపారు.వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ, బాగో గులు, మెయింటెనెన్స్, మందులు, ఆహార అవసరా లను, ఇంట్లో ప్రశాంతత సరైన సపోర్ట్ ఇచ్చి కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ రోజుల్లో మనుషులకు ఇవ్వా ల్సిన సమయాన్ని టీవీలు, ఫోన్లకు కేటాయిస్తూ వృద్ధుల ను వృద్ధాశ్రమాల్లో వదిలివే స్తున్నారని, వారు కూడా వృద్ధులు అవుతారని, కుటుంబ సభ్యులు కలిసి మెలిసి వృద్ధులకు సమయం కేటాయించి, వారి మనసును బాధపెట్టకుండా చూసుకోవా లని సూచించారు. ఆస్తులు రాయించుకున్న తర్వాత వృద్ధులను హింసించడం, నిరాదరణకు గురిచేయడం, రోడ్లపై వదిలివేయడం వంటి ఘటనలు జరిగితే, బాధిత వృద్ధులు కోర్టును ఆశ్రయించి కేసు వేస్తే, తల్లిదండ్రుల సంరక్షణ,పోషణచట్టం-2007 ప్రకారం ఆ ఆస్తులు తిరిగి వృద్ధులకే దక్కుతాయి" అని స్పష్టం చేశారు. వృద్ధులకు ఏవైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ట్రోల్ ఫ్రీ నెంబర్ 15100 సంప్రదించాలని, ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని తెలిపారు.ఈ కార్య క్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనో జ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి మురళీధర్, సీనియర్ న్యాయవాది రఘువీర్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం వారికి న్యాయ పరంగా లభించే చట్టాల గురించి వివరించారు.చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మి పతి గౌడ్ ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు జాగ్రతి కమిటీ సభ్యులు కాలప్ప, కుర్మన్న, నారాయణపేట బార్ అసోసియేషన్ న్యాయ వాదులు, కోర్టు, లోక్ అదాలత్ సిబ్బంది, పోలీసులు, వయోవృద్ధులు, మహిళలు, కక్షిదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 20.ఫిర్యాదులు.



నారాయణపేట జూన్ 15: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ను సత్వరమే పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఆర్.ఓ. రాజేశ్వరి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మక్తల్ మున్సిపల్ కమిషనర్ ఎస్సీ హాస్టల్ తనిఖీ చేయాలని ఆదేశించారు. స్కూల్స్, రెసిడెన్షియల్ హాస్టల్, కళాశాల లు ప్రారంభం అయినందున వాటిని తనిఖీ చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఆహార నాణ్యత పై రిపోర్ట్ ఇవ్వాలన్నారు. సర్ స్టార్ట్ అవుతున్నది న్యూ రోల్ నమోదు తయారు చేయాలన్నారు. బిఎల్ఓ లకు సంబంధించిన శిక్షణ ఇవ్వాలన్నారు. వీఐపీ లిస్టు తయారు చేయాలని, హౌసిం గ్ రివ్యూ నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో, స్టాప్ డయేరియా, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్




హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్15(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,పోలియో నిర్మూలనతో పాటు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపడుతున్న పల్స్ పోలియో, స్టాప్ డయేరియా క్యాంపెయిన్, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్, ఆయా కార్యక్రమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలు వంటి అధిక ప్రమాద ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ట్రాన్సిట్ పాయింట్లతో పాటు అన్ని పోలియో కేంద్రాల్లో పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ప్రతి కేంద్రంలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్యక్రమం విస్తృతంగా జరిగేలా స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు భాగస్వామ్యం కావాలని కోరారు.జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి, 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డయేరియా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొందించేందుకు భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాం కుమార్ మాట్లాడుతూ, జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలోని 84,298 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 472 పోలియో బూత్లు, మొబైల్ బృందాలు, ట్రాన్సిట్ పాయింట్లు, అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మాట్లాడుతూ, జూన్ 15 నుంచి జూలై 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలను పంపిణీ చేయడంతో పాటు డయేరియా నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపడతారని వివరించారు.జూలై 13, 20 తేదీల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించి, ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులందరికీ ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయనున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, డి ఆర్ ఓ శ్రీనివాస్, జెడ్పి సీఈఓ శేషాద్రి పంచాయతీరాజ్, మహిళా మరియు శిశు సంక్షేమ, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై గ్రీవెన్స్ లో వినతి పత్రం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 15 : వ్యవసాయ సీజన్ ఆరంభమవుతున్న తరుణంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకెఎస్ ) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో అధికారి , మండల తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జ రామారావు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రత్తి,మిర్చి,వరి మరియు ఇతర విత్తనాలు నాణ్యమైనవి సబ్సిడీ ధరలకు సరఫరా చేయాలని, ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్న, వరి ధాన్యానికి సంబంధించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న రైతు భరోసానిధులు వెంటనే విడుదల చేసి పంట సాయానికి ఉపయోగపడాలని, ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా సహాయం అందించాలని, యూరియా కొరతను నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలని, కుంటలు చెరువుల కింద ఉన్న పంట కాలవలను మరమ్మతులు చేయాలని మంచి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం , సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్ , సిఐటియు మండల కన్వీనర్ కే. నరేంద్ర , వాసం భాస్కర్ , మధుర కోల సుధాకర్ , తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి..తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి

-ప్రజావాణిలో 31 ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ఆవేదన

-సీజ్ చేసిన పవనాలలో మళ్లీ నిర్మాణాలు.. ఉన్నతాధికారుడు జోక్యం చేసుకోవాలి




శేరిలింగంపల్లి, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ మక్త మహబూబ్పేట్ పరిధిలోని సర్వే నంబర్ 44లో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఇప్పటివరకు 31 ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందు కు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్నప్పటికీ, వాటిని బుట్టదాఖలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేసినా, అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోనై అధికారులు స్పందించకపోవడం ప్రజాపాలన వ్యవస్థపై ప్రజలలో అనుమానాలు కలిగిస్తోందని పేర్కొన్నారు. సీఎంసీ అధికారులు గతంలో సీజ్ చేసిన కొన్ని భవనాల వద్ద సీలింగ్ బోర్డులు తొలగించి మళ్లీ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని సంతోష్ రెడ్డి ఆరోపించారు. సీజ్ చేసిన భవనాలలో యథేచ్ఛగా నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు కూడా నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అక్రమ నిర్మాణాలపై




ఇప్పటికే పలు నోటీసులు జారీ చేసినప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, మియాపూర్ సర్కిల్-48 కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, సీజ్ చేసిన భవనాల సీలింగ్ తొలగించి నిర్మాణాలు కొనసాగిస్తున్న బిల్డర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, సంబంధిత అధికారుల పనితీరుపై విజిలెన్స్ విభాగం, యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) అధికారులు దృష్టి సారించాలని కోరారు. అక్రమ నిర్మాణాల అంశంపై మీడియా ప్రతినిధులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## పారదర్శకంగా సేవలు అందించాలి ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జూన్ 15:పోలీసు అధికారులు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు.ఇటీవల పోలీస్ స్టేషన్ లకు నూతన ఎస్హెచ్ఓలుగా బాధ్యతలు స్వీకరించిన దామరగిద్ద ఎస్ఐ నరేష్, కోస్గి ఎస్ఐ పురుషోత్తం సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. అనంతరం నూతన బాధ్యతలు



చేపట్టిన అధికారులకు అభినందనలు తెలియజేసి, తమ విధులను అంకిత భావంతో నిర్వహించాలని సూచించారు.మండల పరిధిలో శాంతిభద్రతల పరి రక్షణకు అత్యంత ప్రాధాన్య త ఇవ్వాలని, ప్రజలకు ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధం గా పనిచేయాలని సూచించా రు. గ్రామాలు, పట్టణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, నేరాలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు.ప్రజలతో సత్సంబంధా లు కొనసాగిస్తూ కమ్యూనిటీ పోలీసింగ్ను మరింత బలో పేతం చేయాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునికిమర్యాదపూర్వకంగా స్పందించి న్యాయం జరి గేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, బాలికలు,వృద్ధులు,బలహీన వర్గాల భద్రతకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అదేవిధంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవా ణా, చోరీలు, భూ వివాదా లు, రోడ్డు ప్రమాదాల నివా రణ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజల్లో అవగా హన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని పొందే విధంగా పారదర్శకంగా విధులు నిర్వ ర్తించాలని ఎస్పీ పేర్కొన్నా రు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన చైర్ పర్సన్ మానస



నారాయణపేట జూన్ 15:మక్తల్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో సోమవారం మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రుల కలలు నిజయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రహీమ్ పటేల్ ,కాంగ్రెస్ నాయకులు గుంతలి శివ కుమార్ , పాఠశాలప్రధానోపాధ్యాయులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్




నారాయణపేట జూన్ 15:మన ఊరు - మన ప్రభుత్వ బడి కార్యక్రమంలో భాగంగామంత్రి శ్రీహరి ఆదేశాల మేరకు బడులు తెలిసిన రోజే సోమవారం విద్యార్థుల కు పాఠ్యపుస్తకాల పంపిణీ.కాంగ్రెస్ పార్టీ మాగనూర్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ పంపిణీ చేశారు. మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రభుత్వ బడిలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం సి ఎం.రేవంత్ రెడ్డి ప్రభు త్వం మాట ఇచ్చిన ప్రకారమే బడులు తెరిచిన రోజే పుస్తకాల పంపిణీ చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్, పాఠశాల ప్రధాన ఉపాధ్యా యుడు బాబుల్ రెడ్డి, సర్పంచ్,ఉప సర్పంచ్ రాజు, కాంగ్రెస్ నాయకులు వాకిటి. ,శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 135 ఫిర్యాదులు



నిజామాబాద్, జూన్ 15 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున అన్ని వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లా అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్.సీ.ఓలు విధిగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బాలికల పాఠశాలల్లో ఎక్కడైనా టాయిలెట్స్ అవసరం ఉన్న పక్షంలో తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అన్నారు. కాగా, ఈ నెల 25 నుండి జూలై 24 వరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ కొనసాగనుందని, ఈ ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందే అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు అందరూ బీ.ఎల్.ఓ లను సంప్రదించి మ్యాపింగ్ ను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రక్త దాతకు కలెక్టర్ అభినందనలు





నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 15: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన ప్రోత్సహికుడికి రాష్ట్ర గవర్నర్ అవార్డు గ్రహీతకు కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందనలు తెలిపారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని లోక్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చే ప్రదానం చేసిన వ్యక్తిగత అత్యధిక రక్తదాన ప్రోత్సహికుడు అవార్డును రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి ప్రశాంత్ అందుకున్నారు. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లోక రమణ రెడ్డి తరపున ఈ అవార్డును ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఇలా త్రిపాఠి అవార్డు గ్రహీత ప్రశాంత్‌ను అభినందించారు. జిల్లాలో తలసేమియా బాధిత చిన్నారులకు నిరంతరాయంగా రక్తం అందుబాటులో ఉండేందుకు వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సాయాగౌడ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, జిల్లా కార్యదర్శి గోక అరుణ్ బాబు, మోపాల్ మండల చైర్మన్ వెంకటేశ్వర్లు, పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారి పాఠశాలలో చేరాలి చేరికల పెంపుపై ప్రత్యేక దృష్టి

డి ఈ ఓ గోవింద రాజు



నారాయణపేట, జూన్ 15:ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్యను అందించడం మనం దరి ఉమ్మడి బాధ్యత అని జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజు పేర్కొన్నారు.సోమవారం నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శివాజీనగర్ , ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పరిమళ పురం పాఠశాలలను ఆయన సందర్శించారు.ఈ సందర్భం గా విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ను పంపిణీ చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభ మైన నేపథ్యంలో ప్రతి విద్యా ర్థికి అవసరమైన విద్యా సామగ్రి సకాలంలో అందేలా చూడాలనిఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, నమోదు వివరాలు, బోధన-అభ్యసన ప్రక్రియ, తరగతి గదుల నిర్వ హణ, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను జిల్లా విద్యాశాఖాధికారి పరిశీలిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకా లు, యూనిఫాంలు, అల్పా హార,మధ్యాహ్న భోజన పథకాలు తదితర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచిం చారు.ప్రతి ఇంటిని సంద ర్శించి పాఠశాల వయస్సు గల పిల్లల వివరాలను సేక రించాలని, ఇంకా పాఠశా లలో చేరని బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిం చేందుకు ప్రత్యేక కృషి చేయా లని ఆదేశించారు. విద్యార్థు ల చేరికల పెంపు, నిలుపు దల విషయంలో ఉపాధ్యా యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించా రు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పరిమ ళపురంలో ఈ రోజు నమో దైన నూతన ప్రవేశాలను జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల చేరికల పెంపున కు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ఇదే ఉత్సాహంతో మరిన్ని ప్రవే శాలు సాధించాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల రాం నాయక్,శంకర్, సురేందర్, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు నాగార్జున శ్రీనివాస్ పాల్గొ న్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్యను అందించడం మనందరి ఉమ్మడి బాధ్యత. విద్యార్థుల చేరిక పెంపు ద్వారా సమాన విద్యా అవకాశాలను ప్రతి చిన్నారికి అందిస్తామని అన్నారు.

# కాశీ విశ్వనాథ్ వచ్చిన తరువాతే జిల్లాకు అవినీతి మరకలు..

---- కొనుగోలు సరే..!
మాయమైన ధాన్యం సంగతేమిటీ

--- అక్రమ ధాన్యం కేటాయింపులపై

ఊసే ఎత్తని డిఎస్ఓ..

----- అదనపు కలెక్టర్, డీఎం లేకుండానే సమావేశం పెట్టడం వెనుక ఆంతర్యమేమిటీ..!

---- డీఎస్ఓ ఎన్ని వేషాలు వేసినా చంచల్ గూడ జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే..

--- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్.





వనపర్తి లోకల్ గైడ్ జూన్ 15:(అంబటి స్వామి ప్రతినిధి) . ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు సరే కానీ, జిల్లాలో జరిగిన అవినీతి, అక్రమాల సంగతి ఏంటని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ ను ప్రశ్నించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరే ట్ లో నిర్వహించిన ప్రజావాణిలో సివిల్ సప్లయ్ శాఖలో జరుగుతున్న అవకతవకలపై ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు, అవకతవకలు, అక్రమాల గురించి బహిర్గతం చేయకుండా డిఎస్ఓ తాను సుద్దపూసనని మీడియా సమావేశంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, ప్రభుత్వం తరఫున రైతులకు చెల్లించిన డబ్బుల గురించి చెప్పడం సరే, కానీ ఈ వివరాలు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వివరించి ఉంటే జిల్లా ప్రజలు నమ్మే పరిస్థితి ఉండేదన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టరును కాదని డీఎస్ఓ ధాన్యం కొనుగోలు వివరాలు వెల్లడించడం దేనికి సంకేతమని, జిల్లాలో కలెక్టర్ ఉన్నారా? లేక డీఎస్ఓనే కలెక్టరుగా వ్యవహరిస్తున్నారా..? అని ఆయన నిలదీశారు. మిల్లులకు అనుమతులు ఇవ్వడం, మిల్ కోడ్ ఇవ్వడం, బిజీ ప్రకారం ధాన్యం కేటాయించడం, ట్యాగింగ్ చేయడం వంటి విధులు డిఎస్ఓ పరిధిలో ఉంటాయని, గన్ని బ్యాగుల పంపిణీ, ట్రాన్స్ పో ర్ట్ ప్రక్రియ, పేమెంట్ చేయడం వంటి పనులు డిఎం చేయాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండా సర్వం తానే అనే విధంగా అదనపు కలెక్టర్, డిఎం లేకుండా మీడియా సమావేశం ఎలా నిర్వహించారని ఆయన నిలదీశారు. వరస్ట్ వనపర్తిని తాను వచ్చిన తర్వాతే సర్వాంగ సుందరంగా చేసినట్లు చిలుక పలుకులు పలికిన డిఎస్ఓ పాత బకాయిలు ఎంత వసూలు చేశారో చెప్పాలని అన్నారు. దాదాపు రూ. 763 కోట్ల పాత బకాయిలలో కనీసం ఒక రూ. లక్ష అయినా రికవరీ చేశారా? చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.2024-25 రభి సీజన్లో రికవరీ ఎవరు చేశారని, 15 శాతం రికవరీ అయిన తర్వాత విధులకు సెలవు పెట్టి వెళ్ళింది మీరు కాదా అని ప్రశ్నించారు. అప్పుడున్న అదనపు కలెక్టర్ డిఎం చొరవతో 90 శాతం వరకు రికవరీ చేశారని ఆయన గుర్తు చేశారు. 2023-24 ఏడాదిలో కమిషనర్ నుంచి సిఎంఆర్ అలాట్ మెం ట్ వస్తే కూడా త్వరగా ఇవ్వలేదని, డీఎస్ఓకు బేరం కుదరకపోతే ఎంతకైనా తెగిస్తాడని ఆయన విమర్శించారు.సమయం దాటిపోతున్న ప్పుడు అనుమతులు ఇచ్చి పలువురు రైస్ మిల్లర్ల నుంచి ఫాల్టర్లుగా చేసిన ఘనత కూడా డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ దేనన్నారు. నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలు మాట్లాడుతున్న డిఎస్ఓ రూ.5 లక్షల బిజీ ఇచ్చిన మిల్లుకు రూ.7 కోట్ల ధాన్యం ఎలా కేటాయించారని, రూ.10 లక్షల బిజీ ఇచ్చిన మిల్లుకు రూ. 6.5 కోట్ల ధాన్యం ఎలా కేటాయించారో చెప్పాలన్నారు.అదేవిధంగా రూ. 18 కోట్ల ధాన్యం మాయమై.. కస్టోడియనుగా ఉన్నటువంటి అదే మిల్లులో మళ్ళీ రూ. 9 కోట్ల ధాన్యం ఎలా మాయం అయ్యిందో వివరించాలని సూటిగా ప్రశ్నించారు. అదేవిధంగా పెబ్బేరులో ఉన్న సాయి గణేష్ రైస్ మిల్, సాయి గణేష్ ఇండస్ట్రీస్ రెండు మిల్లులు కలిపి దాదాపు రూ. 43 కోట్లు ప్రభుత్వానికి బకాయి ఉందని, ఇట్టి రెండు మిల్లులను మూడు సంవత్సరాల పాటు (ఆరు సీజన్లు) జిల్లా కలెక్టర్ బ్లాక్ లిస్టులో పెట్టడం, తిరిగి మళ్లీ కస్టోడియనుగా నెల రోజులకే ధాన్యం కేటాయిస్తూ అనుమతులు ఇవ్వడం అవినీతి కాదా అని ప్రశ్నించారు. ఈ అవినీతి వెనుక జిల్లా కలెక్టర్, డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ ఇద్దరిలో ఎవరి ప్రమేయం ఉందో జిల్లా ప్రజలకు వివరించాలన్నారు. నేడు తిరిగి అదే మిల్లుకు వందలకోట్ల ధాన్యాన్ని కేటాయించడం అవినీతి కాదా? అని అన్నారు. ఇన్ని రోజులు డిఎస్ఓ అవినీతి అక్రమాలపై ప్రశ్నించిన తమ దగ్గర పూర్తి సాక్షాదారాలు ఉన్నాయని, కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, మీడియా సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వస్తావా అని సవాల్ విసిరారు. గత రబీ సీజన్లో మిగిలిన 23 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని జిల్లాలోని మిల్లులకు కేటాయించాలని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ మీరు కేటాయించకపోవడం వల్లే నేడు మిల్లుల కొరత ఏర్పడింది అన్నది నిజం కాదా అని అన్నారు. ఇప్పటికైనా కమలహాసన్ యాక్షన్లు మాని చేసిన తప్పును ఒప్పుకోవాలని, అవినీతి డీఎస్ఓ కాశీ విశ్వనాథ్ ను చంచల్ గూడ జైలుకు పంపించి ఊచలు లెక్క పెట్టించే వరకు బీసీ పొలిటికల్ జేఏసీ నిద్రపోద న్నారు.

**---- జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందే ...**

డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వనపర్తి జిల్లాను, జిల్లా ప్రజలను కించపరిచే విధంగా వరస్ట్ వనపర్తి అని సంబోధించడాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కాశీ విశ్వనాథ్ ప్రభుత్వ ఉద్యోగి కాక ముందు నుంచే వనపర్తి అభివృద్ధిలో ముందు వరుసలో ఉందని, ఇక్కడి ప్రజలు విజ్ఞతగలవారని,మేధావులు, కవులు, కళాకారులతో కూడిన విద్యాపర్తిగా రాష్ట్రంలోనే ఒక గుర్తింపు పొందిన పట్టణంగా ఉందని గుర్తు చేశారు. అలాంటి ఘనకీర్తి కలిగిన జిల్లాను వరస్ట్ వనపర్తి అని సంబోధించిన డీఎస్ఓ కాశీ విశ్వనాథ్ తన అహంకార బుద్ధిని ప్రదర్శించాడని మండిపడ్డారు. తక్షణమే తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జిల్లా ప్రజలకు మీడియా ముఖంగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కృష్ణ ప్రసాద్, రామన్ గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు ..!

# పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట.

**జూన్, 28న 0-5 సంవత్సరాల ప్రతి శిశువుకు రెండు చుక్కల పోలియో మందు..**


**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..**



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 15 :(అంబటి స్వామి ప్రతినిధి)..భారత దేశంలో ప్రస్తుతం పోలియో మహమ్మారి లేనప్పటికీ ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ వంటి దేశాల్లో ఇప్పటికీ పోలియో మహమ్మారి ఉన్నందున భారత దేశంలో పోలియో రాకుండా ఉండేందుకు 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్న పిల్లలకు జూన్ 28న పోలియో చుక్కలు వేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఇందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, విద్యా శాఖలు సమన్వయంతో పనిచేసి వనపర్తి జిల్లాలో 0-5 సంవత్సరాల ప్రతి ఒక చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 28న ఆదివారం ఉన్నప్పటికి ఏ ఒక్క పిల్లాడు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ఇప్పటికే పిల్లలకు పోలియో చుక్కలు వేయించి ఉన్నప్పటికీ ఆదివారం వేసే పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని కలెక్టర్ వివరించారు. సోమవారం ప్రజావాణి హాల్లో జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.మండల విద్యా అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాలో ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేసి వందశాతం విజయవంతం చేసేవిధంగా విధి విధానాలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు.---- జులై, 13న నులిపురుగుల నివారణ దినోత్సవం.పల్స్ పోలియోతోపాటు జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. చిన్న పిల్లలకు వచ్చే అనీమియా, జీర్ణ వ్యవస్థ సమస్యలు, పిల్లలు శారీరకంగా ఎదగకపోవడం వంటి సమస్యల నుండి విముక్తి కల్పించడానికి నులిపురుగుల నివారణ దినోత్సవం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1-19 సంవత్సరాల బాల బాలికలకు ఆల్బెండజోల్ మాత్రను తినిపించడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరం వయస్సు నుండి కళాశాలలో చదివే పిల్లల వరకు వయస్సు, మోతాదు ను బట్టి మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఆల్బెండజోల్ మాత్రలు తినిపించి వనపర్తి జిల్లాను అనీమియా రహిత జిల్లాగా మార్చాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పిల్లలకు అవసరమైనన్ని పోలియో వయోలిన్ లు , ఆల్బెండజోల్ మాత్రలు ఉన్నాయని, జూన్, 28న ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేసే విధంగా పకడ్బందీగా ప్రణాళికలు చేసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా జులై 13న జాతీయ నులిపురుగుల నివారణ రోజున 1-19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్, డి. ఆర్ ఓ సూర్యప్రకాష్ , జడ్పీ సి ఈ ఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి జోగు రామన్న ప్రకటన హలో యువత.. చలో సిసిఐ పరిశ్రమ



అదిలాబాద్ జిల్లా (లోకల్ గైడ్):ఆదిలాబాద్ నిరుద్యోగ యువతీ యువకులారా, సీసీఐ పరిశ్రమ ఏర్పాటు దిశగా సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న "హలో యువత.. చలో సీసీఐ పరిశ్రమ " కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి జోగు రామన్న పిలుపునిచ్చారు.సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను కూల్చివేసే చర్యలకు పాల్పడటం వల్ల యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం ఉదయం 9 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి సిమెంట్ ఫ్యాక్టరీ వరకు సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న కీలక పరిశ్రమ అంతరించిపోతుందనే పరిస్థితిని ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై విస్తృత అవగాహన కల్పించాలి.

----- ప్రజలందరిలో ఎస్ ఐ ఆర్ పై ఉన్న అపోహలు తొలగించాలి:

-- జూన్ 23న జిల్లా కేంద్రంలో 2 కే రన్ నిర్వహణ..

---- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ...




వనపర్తి లోకల్ గైడ్ జూన్ 15:(అంబటిస్వామి ప్ర తినిధి).ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఎస్ ఐ ఆర్ పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం కోసం చేపట్టనున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అత్యంత కీలకమైందని తెలిపారు. ముఖ్యంగా డబుల్ ఓట్లను గుర్తించి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలందరూ ఇటువంటి అపోహలు లేకుండా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఎన్యుమరేషన్ ఫారాలను తప్పని సరిగా పూరించే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేసేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి అర్హుడైన ఓటరు ఈ ప్రక్రియలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు జిల్లా కేంద్రంలో ఈ నెల 23 న 2కే రన్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వనపర్తి బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమయ్యే ఈ 2కే రన్ విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్య ప్రకాష్, జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముదుమాల్ లోనూతన విద్యా సంవత్సరం ఘనంగా ప్రారంభం



నారాయణపేట జూన్ 15:మాగనూర్ మండలం ముదుమాల్ పాఠశాలలో సోమవారం 2026 -2027 నూతన విద్యా సంవత్సరం ను ప్రధానోపాధ్యాయులు నిజముద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు . నూతన విద్యా సంవత్సర మును పురస్కరించుకొని పాఠశాలకు హాజరైన విద్యా ర్థినీ విద్యార్థులపై పుష్పాలు చల్లుతూ గులాబీ పూలను చేతికి అందిస్తూ ఘనంగా విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం స్వాగతం తెలిపారు. విద్యార్థులు కృతజ్ఞతా భావం తో ఉపాధ్యాయ బృందం కు ధన్యవాదాలు తెలుపుతూ పాదాభివందనం చేస్తూ పాఠ శాలలోకి ప్రవేశించారు.అంతకుముందు ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రతి తరగతి గదిని నిశితంగా పరిశీలిస్తూ ఎలాం టి క్రిమి కీటకాలు లేవని నిర్ధారించిన తర్వాత విద్యా ర్థులను తరగతి గదిలోకి పంపించారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ విద్యా ర్థులు ప్రతినిత్యం క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని ప్రతి రోజు ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను నేర్చుకొని ఉన్నత స్థాయికి రావాలని సూచించా రు.అదేవిధంగా ప్రభుత్వము అందజేస్తున్న పుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ప్రభుత్వ సూచనల మేరకు పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృం దం కురుమయ్య, జనార్దన్ రెడ్డి,శ్రీనివాస్, మాధవి, రమే ష్ తిమ్మప్ప, హేమా,మీనా కుమారి పాల్గొన్నారు.

## నాగయ్య గుంపు -- కోటిలింగాల గ్రావెల్ రోడ్డు నిర్మాణం : రైతులకు వరం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, లోకల్ గైడ్, జూన్ 15 : పొలంపల్లి , భాగ్యనగర్ గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులు చాలా కాలంగా రవాణా సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో నాగయ్య గుంపు నుండి కోటిలింగాల వరకు ఉన్న మట్టి రహదారి బురదమయంగా మారి రైతులు తమ పంటలను తరలించుకోవడం , వ్యవసాయ పనుల కోసం రాకపోకలు సాగించడం ఎంతో కష్టసాధ్యమయ్యేది. ఈ సమస్యను గుర్తించిన స్థానిక రైతులు వైరా నియోజకవర్గ శాసన సభ్యులు రాందాస్ నాయక్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. రైతుల సమస్యలను సానుకూలంగా స్వీకరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో, వినతిపత్రం అందించిన వారం రోజుల వ్యవధిలోనే పొలం పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ , ఖమ్మం జిల్లా దిశ కమిటీ సభ్యులు దారావత్ హేమలత బాలాజీ ప్రత్యేక చొరవ తీసుకొని పాలకవర్గ సభ్యుల సహకారంతో నాగయ్య గుంపు నుండి కోటిలింగాల వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఈ రోడ్డు నిర్మాణంతో రైతులకు ఎంతో ఉపశమనం లభించింది. వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడం, ఎరువులు, విత్తనాలు మరియు ఇతర వ్యవసాయ సామగ్రిని పొలాలకు చేర్చడం సులభతరమైంది. అదేవిధంగా గ్రామ ప్రజల రాకపోకలు కూడా సౌకర్యవంతంగా మారాయి. గతంలో వర్షాకాలంలో నడవడానికి కూడా ఇబ్బందిగా ఉన్న ఈ మార్గం ఇప్పుడు సురక్షితమైన రవాణా సదుపాయంగా మారింది. గ్రామ పంచాయతీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కొత్త దిశను చూపుతున్నాయి. ఇప్పటివరకు కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన పొలం పల్లి గ్రామ పంచాయతీ, గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే పూర్తయిన మరియు ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులే గ్రామ పంచాయతీ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ గ్రావెల్ రోడ్డు నిర్మాణం రైతుల కలలను సాకారం చేయడమే కాకుండా గ్రామీణాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. గ్రామ ప్రజలు, రైతులు సర్పంచ్ హేమలత బాలాజీ , పాలకవర్గ సభ్యులకు మరియు ఎమ్మెల్యే శ్రీ రాందాస్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.

# ఉపాధి హామీ పనుల్లో కార్మికుల సమీకరణ పెంచి మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలి..

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



లోకల్ గైడ్' ఖమ్మం:రైతులకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలిఉపాధి హామీ కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలివైరా నియోజకవర్గంలోని ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఖమ్మం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే సాగునీటి వనరుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపట్టి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.సోమవారం వైరా నియోజకవర్గ పరిధిలో పర్యటించిన జిల్లా కలెక్టర్, వైరా మండలం సొన్నాల లక్ష్మీపురం గ్రామంతో పాటు కొనిజర్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న కేనాల్ లింక్ కాలువ పూడికతీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి కలెక్టర్ కార్మికులతో మాట్లాడారు. వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామీణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని అన్నారు. కాలువల పూడికతీత, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు, రైతులకు సాగునీరు అందించే మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల లభ్యతను పెంచి, ఎక్కువ మంది కార్మికులకు పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చూడాలని, కూలీల హాజరు నమోదును పారదర్శకంగా నిర్వహించాలని, మాస్టర్ రోల్స్‌లో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.ఉపాధి హామీ పనుల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి పనిని ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటో క్యాప్చరింగ్ చేసి నమోదు చేయాలని, జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించు కోవాలని కలెక్టర్ అన్నారు. పనుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకొని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.ప్రస్తుతం కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పని స్థలాల్లో షేడ్ నెట్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించడంతో పాటు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల ప్రభావం వల్ల కార్మికులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో ఉపాధి హామీ పథకం గురించి మరింత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాస్టర్ కార్డులను పరిశీలించిన కలెక్టర్, పని దినాల నమోదు, హాజరు వివరాలు, చెల్లింపుల స్థితిగతులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.జిల్లాలో ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు మహిళా సంఘ భవనాల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎంపీడీవోలు పనుల అమలు, పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధిక సంఖ్యలో కార్మికులను సమీకరించి పనులు నిర్వహిస్తే అదనపు కాంపోనెంట్ నిధులు పొందే అవకాశం ఉందని తెలిపారు.కార్మికులు చేసిన పనికి సంబంధించిన వేతన వివరాలను అదే రోజున వారికి స్పష్టంగా తెలియజేయాలని, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, వ్యవసాయ మౌలిక సదుపాయాల బలోపేతంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ తనిఖీలలో కొనిజర్ల తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో ఉపేంద్రయ్య, సర్పంచ్ గుదే పుష్పావతి, వైరా తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో సక్రు నాయక్, లక్ష్మీపురం సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ : తుంబూరు దయాకర్ రెడ్డి



లోకల్ గైడ్' ఖమ్మంమంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో 46 మందికి అందజేత "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి మధ్యవర్తులు లేకుండా, వంద శాతం పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.16,64,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు రూపాయి కూడా పక్కదారి పట్టకుండా, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తూ నేరుగా లబ్ధిదారుల చేతులకే ఈ ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామని వివరించారు.కార్పొరేట్ వైద్య భారాన్ని మోయలేక సతమతమవుతున్న పేద కుటుంబాలకు ఈ సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో భరోసానిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చింతలపాడు పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ

మొట్లగూడెం సర్పంచ్ పొడుగు పెంటయ్య , టీపీసీసీ వైరా సోషల్ మీడియా కో -ఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్





ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 15 : మండలంలోని మొట్లగూడెం గ్రామపంచాయతీ చింతలపాడు లోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నాడు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పొడుగు పెంటయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొడుగు పెంటయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులను ఉపయోగించుకుని బాగా చదువుకోవాలని సూచించారు, ఉపాధ్యాయుల కృషి:విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు...నూతన విద్యా సంవత్సరానికి గాను పుస్తకాలు అందడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు, ఉపసర్పంచ్ తాటి రామారావు , వార్డ్ సభ్యులు సాగబోయిన యశోద టీపీసీసీ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కో -ఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్' ఖమ్మంప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ఖమ్మం,ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119 లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని, వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్ బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## : వరి ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి..

--- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్..



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 15: (అంబటి స్వామి ప్రతినిధి). వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తిగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా, వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం పానగల్ మండలంలోని జమ్మాపూర్, శాఖాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం సేకరణ, తూకాలు, లోడింగ్, తరలింపు ప్రక్రియలను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తిగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా జరగాలని, రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల మేరకు పరిశీలించి సకాలంలో కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు కేంద్రాల్లో హమాలీల సంఖ్యను పెంచాలని, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు సంబంధించిన ట్రక్ షీట్ల అప్‌డేషన్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, తద్వారా రవాణాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, లోడింగ్ ప్రక్రియ ఎంత వేగంగా పూర్తవుతుందో దానికి అనుగుణంగా సరిపడా రవాణా వాహనాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- జిల్లా కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 15:ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన పల్స్ పోలియో సమన్వయ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, కార్యక్రమ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా ఇంటింటి సర్వే ద్వారా ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించాలని సూచించారు. కార్యక్రమ విజయానికి మండల, గ్రామ, వార్డు, పట్టణ స్థాయిల్లో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడడంతో పాటు ఫాగింగ్, పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.డెంగ్యూ రోగులకు ఆర్ఎంపీలు చికిత్సలు అందించకుండా పర్యవేక్షణ చేపట్టాలని, అనుమానిత కేసులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.పాఠశాలల్లో ఆర్‌బీఎస్‌కే బృందాలు నిర్వహించే ఆరోగ్య పరీక్షల అనంతరం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఏఎన్ఎంలు నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన వారికి పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తడి, పొడి చెత్తను రోడ్లపై వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, జిల్లావ్యాప్తంగా డ్రై డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. సమావేశం అనంతరం పల్స్ పోలియో, డెంగ్యూ నివారణ, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.అలాగే మంగళవారం ఉదయం 6 గంటలకు డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం 2కే రన్‌ను విజయవంతం చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, డీఎంహెచ్‌వో డాక్టర్ ధనరాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

-పోక్సో చట్టం కింద దోషిగా నిర్ధారణ..బాధితురాలికి రూ.1 లక్ష పరిహారం



సైబరాబాద్, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మెద్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2015లో నమోదైన బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు బల్బర్ అధికారి అలియాస్ బికాస్ ఛత్రి అలియాస్ వికాస్‌కు మెద్చల్ ప్రత్యేక పోక్సో కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధించింది. అలాగే బాధిత బాలికకు రూ.1 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి, 2015 జూన్ 13న 8వ తరగతి చదువుతున్న బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో నిందితుడు ఇంట్లోకి ప్రవేశించి బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తు నిర్వహించిన అధికారులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన మెద్చల్-మల్కాజిగిరి జిల్లా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి కె.వెంకటేష్ నిందితుడిని దోషిగా తేల్చారు. దీంతో భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 376(1), పోక్సో చట్టం సెక్షన్-4 కింద 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి రూ.1 లక్ష పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ విషయాన్ని సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ ఏ.ముత్యం రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో డీఈఈ సంజీవ్ సేవలు ప్రశంసనీయం.



లోకల్ గైడ్/బంట్వారం మండలంలో విద్యుత్ సంబంధిత సమస్యలపై వెంటనే స్పందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న వికారాబాద్ డివిజన్ డీఈఈ సంజీవ్‌ను మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక నాయకులు సన్మానించి అభినందించారు. మండలంలోని గ్రామాల్లో విద్యుత్ అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ లోపాలు, లైన్ సమస్యలు తలెత్తినప్పుడు తక్షణ చర్యలు తీసుకుని ప్రజల ఇబ్బందులను తొలగించడంలో సంజీవ్ కీలకంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిర్ర ఇసాక్, యాదగిరి, నర్సింలు, నాయకులు మోహన్ రెడ్డి డీఈఈ సంజీవ్‌కు శాలువా కప్పి సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు ఇదే విధంగా కృషి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.



లోకల్ గైడ్/బంట్వారం మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులను సోమవారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక చేయూత అందించడంలో కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోచారం యాదగిరి, శాకం నర్సింలు, సిర్ర సాక్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ, మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, మోహన్ రెడ్డి, ఎస్ యాదయ్యతో పాటు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

- బంట్వారం మండలంలో బెల్ట్ షాపుల దందా జోరు.

- ఉదయం నుంచే మద్యం విక్రయాలు.. రాత్రి వరకు కలెక్షన్ల హవా.

- బెల్టు షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి.



లోకల్ గైడ్/బంట్వారం:మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వెలబుచ్చుకుంటున్నారు. బంట్వారం, సల్బత్తాపూర్, మద్వాపూర్, రొంపల్లి, సుల్తాన్పూర్, తురుమామిడి, బొప్పారం తదితర గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచే మద్యం విక్రయాలు ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు కొనసాగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కిరాణా దుకాణాలే అడ్డాగా...

గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, చిన్న వ్యాపార కేంద్రాలను అడ్డాగా చేసుకుని కొందరు వ్యాపారులు బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిర్దేశిత ధరల కంటే అధిక రేట్లకు మద్యం విక్రయిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.పేద కుటుంబాలపై తీవ్ర ప్రభావంఅక్రమ మద్యం విక్రయాల కారణంగా పేద కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సులభంగా మద్యం అందుబాటులో ఉండటంతో యువతతో పాటు రోజువారీ కూలీలు కూడా మద్యానికి బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తమవుతోంది. దీని ప్రభావం కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై పడటమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సమస్యలకు దారితీస్తోందని వారు పేర్కొంటున్నారు.కల్తీ మద్యం విక్రయాలపై అనుమానాలు.అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో కల్తీ మద్యం విక్రయాలు కూడా జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ సంబంధిత శాఖల నుంచి తగిన చర్యలు కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.గ్రామాల్లో సాగుతున్న అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే బెల్ట్ షాపుల దందాకు అడ్డుకట్ట పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే గ్రామ పంచాయతీలు, ప్రజాప్రతినిధులు కూడా ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# చిన్న మొత్తాలతో గాలం... పెద్ద మొత్తాలకు టోకరా!

-టెలిగ్రామ్, నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫార్ముల పేరుతో సైబర్ మోసాలు..ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రోజుకు వేల రూపాయల ఆదాయం, కొద్ది రోజులలో డబ్బు రెట్టింపు టాస్క్ పూర్తి చేస్తే భారీ కమిషన్, ట్రేడింగ్ ద్వారా ఖచ్చితమైన లాభాలు వంటి ఆకర్షణీయమైన ఆఫర్లతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని సైబరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం హెచ్చరించింది. ముఖ్యంగా టెలిగ్రామ్ గ్రూపులు, నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫార్ములు, ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుని కోట్ల రూపాయల మోసాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించింది. సైబర్ నేరగాళ్లు ముందుగా సోషల్ మీడియా, టెలిగ్రామ్ లేదా ఇతర ఆన్‌లైన్ వేదికల ద్వారా బాధితులను సంప్రదించి ప్రత్యేక గ్రూపులలో చేర్చుకుంటారు. ఆ గ్రూపులలో అంతర్జాతీయ కంపెనీలు, ప్రముఖ హోటళ్లు, రిసార్టులు లేదా పేరొందిన బ్రాండ్ల ప్రతినిధులమని చెప్పుకుంటూ నమ్మకం కల్పిస్తారు. పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో చిన్న మొత్తాలలో పెట్టుబడులు పెట్టించి, కొంత లాభం వచ్చినట్లు చూపిస్తూ బాధితులలో విశ్వాసం పెంచుతారు. ఖాతాలో లాభాలు కనిపిస్తాయి..కానీ చేతికి డబ్బులు రావు! విత్‌డ్రా పేరుతో మరిన్ని చెల్లింపులు కోరుతూ మోసం, ఈ మోసాలలో భాగంగా 'ప్రొడక్ట్ ప్రమోషన్, 'ఆన్‌లైన్ టాస్కులు, ఆర్డర్ బుకింగ్, ట్రేడింగ్ కార్యకలాపాలు వంటి పనులు చేస్తే అధిక కమిషన్ లేదా భారీ లాభాలు వస్తాయని నమ్మిస్తారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్ లేదా ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేయించి, మొదట కొన్ని వందలు లేదా వేల రూపాయలతో పెట్టుబడి పెట్టిస్తారు. ప్రారంభంలో చిన్న మొత్తాలను తిరిగి చెల్లించి నమ్మకం కల్పించిన తర్వాత, లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెడతారు. బాధితుడు పెట్టుబడులు పెంచిన కొద్దీ నకిలీ వెబ్‌సైట్లలో భారీ లాభాలు వచ్చినట్లు చూపిస్తారు. అయితే డబ్బు విత్‌డ్రా చేసుకునే సమయంలో అకౌంట్ వెరిఫికేషన్ ఫీజు ట్యాక్స్ క్లియరెన్స్, సెక్యూరిటీ డిపాజిట్, వీఐపీ అప్‌గ్రేడ్, విత్‌డ్రా అన్‌లాక్ ఛార్జీలు, వంటి పేర్లతో అదనపు చెల్లింపులు కోరుతారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో డబ్బు పెట్టిన బాధితులు తమ డబ్బు తిరిగి వస్తుందనే ఆశతో మరిన్ని చెల్లింపులు చేస్తుంటారు. అయినప్పటికీ డబ్బు తిరిగి రాకపోగా, చివరకు నేరగాళ్లు వారిని బ్లాక్ చేయడం లేదా మరింత డబ్బు డిమాండ్ చేయడం జరుగుతోంది. టెలిగ్రామ్ లేదా సోషల్ మీడియా గ్రూపుల్లో వచ్చే అధిక లాభాల హామీలను నమ్మవద్దు.ముందుగా డబ్బు చెల్లించాలని కోరే ఉద్యోగ అవకాశాలను తిరస్కరించండి. తెలియని వ్యక్తులు పంపిన ట్రేడింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లు లేదా లింకులలో నమోదు చేసుకోవద్దు. గ్రూపులలో చూపించే లాభాల స్క్రీన్‌షాట్లు, విజయ కథనాలు, ఫేక్ రివ్యూలను నమ్మవద్దు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే పథకాల నుంచి దూరంగా ఉండండి. డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి అదనపు చెల్లింపులు కోరితే వెంటనే అప్రమత్తం కావాలి. ఇప్పటికే పెట్టుబడి పెట్టిన డబ్బు తిరిగి వస్తుందనే ఆశతో మరిన్ని డబ్బులు పంపవద్దు. మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి లేదా జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయండి.

## అల్లునూర్‌లో బీఆర్ఎస్ అవగాహన సమావేశం - హరీష్ రావు, రసమయి హాజరు

బెజ్జంకి మండలం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలి -- మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి పిలుపు



బెజ్జంకి, (లోకల్ గైడ్) జూన్ 16:ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ా×=) కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు భారత రాష్ట్ర సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో మంగళవారం (ఈ రోజు) అల్లునూర్‌లో అవగాహన సమావేశం నిర్వహించనున్నారు. అల్లునూర్‌లోని లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.పోలింగ్ బూత్ స్థాయిలో ా×= కార్యక్రమం, పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి కోరారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో ఫీజు రాయితీ కల్పించండి

వికారాబాద్ జిల్లా డీఈవో కు టిడబ్ల్యూజేఎఫ్ వినతి



లోకల్ గైడ్ కొడంగల్ : వికారాబాద్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరి పిల్లలకు పాఠశాల ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామచందర్, జిల్లా కార్యదర్శి షఫీ లు అన్నారు, సోమవారం వికారాబాద్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో డిఇఓ అబ్దుల్ ఘనికి ఫీజు రాయితీ విషయమై వినతి పత్రం అందించారు, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఇందుకు సంబంధించిన వివరాలను డి ఈ ఓ కు వివరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల పిల్లలకు ప్రతి విద్యా సంవత్సరం మాదిరిగా ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లా పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇచ్చేలా తగు సూచనలతో ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఇఓ వెంటనే తగు ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు, టీడబ్ల్యూజేఎఫ్ నాయకుల విజ్ఞప్తికి సానుకూల నిర్ణయం పట్ల టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భీంశప్ప, మురళీమోహన్ గుప్తా, ఆనంద్, జిల్లా సహాయ కార్యదర్శి చేన్ బసప్ప, హఫీజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి 'ఛలో" హైదరాబాద్

--- 18న గన్‌పార్క్ నుంచి భారీ ర్యాలీ ..

--- పెద్దఎత్తున పాల్గొనాలని జిల్లా జర్నలిస్టులకు పిలుపు..

వనపర్తి లోకల్ గైడ్ జూన్ 15: (అంబటి స్వామి ప్రతినిధి). జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 18న నిర్వహించే "ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి జిల్లా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు మేరకు ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వైపు భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి జర్నలిస్టులు, పత్రికా నిర్వాహకులు, కేబుల్ టీవీ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనున్నారని వారు పేర్కొన్నారు.జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బీమా సౌకర్యాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే చిన్న, మధ్య తరహా పత్రికలకు పెండింగ్‌లో ఉన్న ప్రకటన బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ప్రకటనలను క్రమం తప్పకుండా ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా వనపర్తి జిల్లా జర్నలిస్టులందరూ పెద్దఎత్తున పాల్గొని సంఘీభావం తెలియజేయాలని అంబటి స్వామి, గంగవరం రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## అశ్వారావుపేట కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

కేక్ కటింగ్, సేవా కార్యక్రమాలు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక రింగ్ రోడ్డు కూడలిలోని దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు,



కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భట్టి విక్రమార్కకు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరుపేదల పక్షపాతిగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న భట్టి విక్రమార్క మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సేవాదళ్ ఆధ్వర్యంలో మానవత్వాన్ని చాటుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సమక్షంలో కేక్ కట్ చేసి, వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వారికి పండ్లు, పాలు పంపిణీ చేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు బండారు మహేష్, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తమ్మిశెట్టి పోసి, మండల సేవాదళ్ సెక్రెటరీ సుకూర్, కొప్పుల శ్రీను, దేవరాజు ఎస్టీ సెల్ సింహాచలం, మాడి గంగరాజు, మధు, రాము, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్ జె.ఆర్ ఫ్యామిలీ ధాబాపై మెరుపు దాడి.. 55 లీటర్ల మద్యం స్వాధీనం

ధాబా యజమానితో పాటు 17 మందిపై కేసులు నమోదు -- టాస్క్‌ఫోర్స్, గజ్వేల్ పోలీసుల సంయుక్త చర్య



గజ్వేల్ (లోకల్ గైడ్) జూన్ 15:గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ గ్రామంలోని జె.ఆర్ ఫ్యామిలీ ధాబాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ టౌన్ పోలీసులు సంయుక్తంగా సోమవారం మెరుపు దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు చేపట్టిన ఈ దాడిలో ధాబాలో అక్రమంగా నిల్వ ఉంచిన మొత్తం 55.7 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ధాబా యజమాని అర్రవెల్లి రవి (45)పై కేసు నమోదు చేయడంతో పాటు, ధాబాలో అక్రమంగా మద్యం సేవిస్తున్న 17 మందిపై కూడా గజ్వేల్ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గజ్వేల్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపారు.ప్రజలు తమ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించినా వెంటనే డయల్-100 లేదా టాస్క్‌ఫోర్స్ ఫోన్ నంబర్ 8712667447కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు విలువైనది

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

బీ ఎల్ ఏ లకు ఎస్ ఐ ఆర్ పై కాంగ్రెస్ నేతలకు శిక్షణ , ఇంటింటికి వెళ్లి అర్హులైన వారిని గుర్తించాలి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 15 : వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్‌ఏలకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, బీఎల్‌ఏలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. బీఎల్‌ఏలు అత్యంత బాధ్యతతో ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించాలని, జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సవరించే ప్రక్రియలో చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పీసీసీ అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణ ద్వారా బీఎల్‌ఏలకు ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు మరియు చిరునామా సవరణ వంటి అంశాలపై ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను వినియోగించుకోవాలి ..... ప్రధానోపాధ్యాయురాలు పి. హరిత





అశ్వారావుపేట, లోకల్ గైడ్ : జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాటలో భాగంగా పండుగ వాతావరణంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించబడింది. పాఠశాల పున:ప్రారంభం సదర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలను కల్పిస్తుందని వీటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, అశ్వారావుపేట హైస్కూల్ తెలంగాణా పబ్లిక్ స్కూల్ గా ఉన్నతీకరించబడుతున్నదని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతోపాటు దూరప్రాంత విద్యార్థుల కోసం రవాణా సౌకర్యం, మధ్యాహ్న భోజనంతో పాటు , బ్రేక్ ఫాస్ట్, సాయింత్రం అల్పాహారం వంటి సౌకర్యాలను కూడా కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు , రాతపుస్తకాలు అందించారు. 10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలో సత్కరించారు. ఈ సందర్భంగా 6వతరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులతో మొక్కలు నాటించి వాటిసంరక్షణా బాధ్యతను వారికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో విద్య, బాలల సంక్షేమ రంగాల్లో కీలక ముందడుగు

మర్కుక్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం

తొలి ఇంటర్ కంట్రీ అడాప్షన్‌తో ముగ్గురు చిన్నారులకు కొత్త కుటుంబాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 15:సిద్దిపేట జిల్లాలో విద్యా, బాలల సంక్షేమ రంగాల్లో సోమవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒకవైపు మర్కుక్ మండల కేంద్రంలో నూతన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ప్రారంభించగా, మరోవైపు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి ఇంటర్ కంట్రీ అడాప్షన్‌తో పాటు ఇద్దరు చిన్నారులకు స్వదేశీ దత్తత ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.మర్కుక్‌లో ప్రారంభమైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో రెండు సెక్షన్లలో 100 మంది ప్రీ-ప్రైమరీ విద్యార్థులు, ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు 320 మంది విద్యార్థులతో మొత్తం 420 మంది విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, మౌలిక వసతులను పరిశీలించి, విద్యార్థుల రవాణా కోసం నాలుగు బస్సులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాల శాశ్వత భవనాల నిర్మాణానికి రూ. 16.62 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.అదే రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలో తొలిసారిగా 18 నెలల బాలికను విదేశీ దంపతులకు దత్తత ఇవ్వగా, ఐదు నెలల బాలుడిని రంగారెడ్డి జిల్లాకు చెందిన దంపతులకు, తొమ్మిది నెలల బాలికను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందిన దంపతులకు అధికారికంగా దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దత్తత తీసుకున్న పిల్లలకు నాణ్యమైన విద్య అందించి, వారి అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు.పిల్లలు లేని దంపతులు అధికారిక మార్గంలోనే దత్తత ప్రక్రియ చేపట్టాలని, సిద్దిపేటలోని శిశు గృహం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో చంద్రకళ, జిల్లా విద్యాశాఖ అధికారి వరగంటి శాస్త్రి, జిల్లా సంక్షేమ అధికారి సీహెచ్ శారద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. రాము, శిశు గృహ మేనేజర్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశలను కాంగ్రెస్ వమ్ము చేసింది మాజీ మంత్రి హరీష్ రావు

శంకరాయకుంటలో బాలవికాస వాటర్ ప్లాంట్ ప్రారంభం

సిద్దిపేట మచ్చవాని కుంటను రూ. కోటితో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నాం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 15:ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలను నిరాశగా మార్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. సోమవారం చిన్నకోడూరు మండలం శంకరాయకుంట గ్రామంలో బాలవికాస వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన



అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కాళేశ్వరం నీళ్లు, రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, బీడీ కార్మికుల పెన్షన్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు రూ.4 వేలుకు పెంచుతామని, రైతుబంధును రూ.15 వేలుకు పెంచుతామని, మహిళలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.శంకరాయకుంట గ్రామానికి కేసీఆర్‌కు ప్రత్యేక అనుబంధం ఉందని, గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడంతో పాటు రింగ్ రోడ్డు, బీసీ కమ్యూనిటీ హాల్, నాగిరెడ్డి చెరువుకు కాళేశ్వరం నీళ్లు అందించడం వంటి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గ్రామంలో ప్రారంభించిన వాటర్ ప్లాంట్‌ను ప్రజలే సంరక్షించుకోవాలని, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం సిద్దిపేట ప్రశాంత్‌నగర్‌లోని మచ్చవాని కుంట అభివృద్ధి పనులను హరీష్ రావు పరిశీలించారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు రూ.1 కోటి నిధులతో మచ్చవాని కుంటను సుందరీకరించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కుంట బండ్‌ను వెడల్పు చేసి ఫుట్‌పాత్, రైలింగ్, లైటింగ్, గజబౌలి, ఓపెన్ జిమ్, చిన్నారుల కోసం చిల్డ్రన్స్ ప్లే ఏరియా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఇప్పటికే రెండు వైపులా బతుకమ్మ ఘాట్ మెట్లు నిర్మించామని, అవసరమైతే మరో వైపున కూడా నిర్మించాలని సూచించారు. వచ్చే 15 రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.మచ్చవాని కుంట అభివృద్ధి ప్రజల ఆరోగ్యం కోసమేనని పేర్కొన్న హరీష్ రావు, ప్రతి ఒక్కరూ రోజూ కనీసం మూడు కిలోమీటర్లు నడవాలని, పిల్లలకు వ్యాయామాన్ని అలవాటు చేయాలని సూచించారు. ప్రశాంత్‌నగర్‌లో మరిన్ని సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

ప్రజావాణిలో 150 వినతులు స్వీకరణ

బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్ 15:ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్‌తో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 150 దరఖాస్తులు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అధికారులు రాకేష్, శృతి జిల్లాలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మేలు చేకూరేలా దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అయిల్ ఫామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి: హరీష్ రావు

సిద్దిపేట నియోజకవర్గంలో

2 వేల ఎకరాల లక్ష్యం రైతులకు ఎరువులు,

సాంకేతిక సహాయం సకాలంలో అందించాలని ఆదేశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 15:అయిల్ ఫామ్ సాగును మరింత విస్తరించి రైతులను ప్రోత్సహించే దిశగా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సూచించారు. సోమవారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆయిల్ ఫెడ్, ఉద్యానవన శాఖ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 4,800 ఎకరాల్లో 1,600 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని, ఈ ఏడాది మరో 2,000 ఎకరాల్లో సాగు విస్తరణ లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై నిరంతరం అవగాహన కల్పిస్తూ కొత్త రైతులను ప్రోత్సహించాలని, మెగా ప్లాంటేషన్ కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, యాప్ లింకేజీ సమస్యల కారణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు.పంట దెబ్బతినకుండా సకాలంలో నీరు, ఎరువులు అందించాలని, ప్రతి ఆరు నెలలకు మెగ్నీషియం, బోరాన్, ప్రతి మూడు నెలలకు పోటాష్, యూరియా, ఎస్ఎస్‌పీ వంటి పోషకాలను వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. మొక్కల చుట్టూ కలుపు పెరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లను రైతులకు అందించాలని తెలిపారు.ఫీల్డ్ స్థాయి అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండి రైతుల సమస్యలను పరిష్కరించాలని, ఆయిల్ ఫామ్ సాగును సిద్దిపేట నియోజకవర్గంలో మరింత విస్తరించేలా కృషి చేయాలని హరీష్ రావు సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ప్రభుత్వ పాఠశాలలకు 'నిర్ణయ్' సంస్థ ఆధ్వర్యంలో డెస్క్ బెంచీల వితరణ: ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్



అదిలాబాద్ జిల్లా (లోకల్ గైడ్) ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడలో తెలుగు, ఉర్దూ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల వసతులకై 'నిర్ణయ్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్యూయల్ డెస్క్ బెంచీలను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, పాఠశాలలకు బెంచీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, దానికి తోడు స్వచ్ఛంద సంస్థలు సైతం తమ వంతుగా చేయూతనివ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సదుపాయాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని ఈ సందర్భంగా కోరారు.అనంతరం 'నిర్ణయ్' సంస్థ డైరెక్టర్ నిఖిని వర్మ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాల ఆధునిక సౌకర్యాలు అందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు కౌన్సిలర్ ల అభ్యర్థన మేరకు, ఎన్ఆర్ఐల ఆర్థిక అనుసంధానంతో ఈ డెస్క్ బెంచీలను సమకూర్చినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రభుత్వ పాఠశాలల్లోని అవసరాలను గుర్తించి, మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ వితరణ కార్యక్రమంలో మండల విద్యాధికారి సోమయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం అనురాధ, వార్డు కౌన్సిలర్ షాలిని యోగేష్ మిట్టాపురే, తెలుగు, ఉర్దూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ జిల్లా (లోకల్ గైడ్)ఈ నెల 21న నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) పరీక్షను జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి సంబంధిత అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. నీట్ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుతో కూడుకున్నదని, ఏ చిన్న పొరపాటుకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, తగినంత వెలుతురు, ఫర్నిచర్ ఉండేలా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎంలతో పాటు అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖను ఆదేశించారు. అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా అదనపు ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారు.ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, క్రమశిక్షణ విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను లోపలికి అనుమతించే ప్రసక్తి లేదని, విద్యార్థులు ఈ 'నిమిషం నిబంధనను' గమనించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, ఉట్నూర్ ఆర్డిఓ మోహన్ సింగ్, ఏవో వర్ణ, విద్యా, వైద్య, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతి లేకుండానే సెల్లార్ నిర్మాణం.

- బల్దియా నోటీసులను బేఖాతర్ చేసిన భవన యజమాని.
- సెల్లార్ తవ్వకాలతో ఇరుగుపొరుగు ఇళ్లకు బీటలు.
- తాండూర్ వాసవి నగర్ లో వివాదాస్పద భవనం.
- నోటీసులు జారీచేసిన ఆగని నిర్మాణం పనులు.
- అధికారుల నిర్లక్ష్యమా? అంటూ స్థానికుల ఆరోపణలు.

లోకల్ గైడ్/తాండూర్:తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని వాసవీనగర్ కాలనీలో ఇంటి నిర్మాణం



పేరుతో చేపట్టిన భవన నిర్మాణం వివాదాస్పదంగా మారింది. మున్సిపాలిటీ నుంచి పొందిన అనుమతులకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం చేపట్టడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణానికి సంబంధించి నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు భవన యజమానికి నోటీసులు సైతం జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయి.సెల్లార్ తవ్వకాల కారణంగా పక్కనే ఉన్న ఇళ్ల గోడలకు బీటలు ఏర్పడగా, ఒక ఇంటి ప్రహరీ గోడ కూలిపోయినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై వివాదం తలెత్తడంతో నష్టపోయిన వారికి కొత్త ప్రహరీ నిర్మించి ఇస్తామని భవన యజమాని హామీ ఇచ్చినట్లు సమాచారం.ఇటీవల ఇంటి నిర్మాణం పేరుతో భారీగా ఇసుక నిల్వ చేసిన వ్యవహారం వెలుగులోకి రాగా, అదే నిర్మాణంలో మరిన్ని ఉల్లంఘనలు జరిగినట్లు బయటపడింది. సెల్లార్ నిర్మాణానికి ప్రత్యేక అనుమతి లేకపోయినా పనులు కొనసాగుతుండటంపై స్థానికులు అధికారుల వైఖరిని ప్రశ్నిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మాణం జరుగుతుంటే నోటీసులు జారీ చేయడానికే మాత్రమే అధికారులు పరిమితమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు.రాజకీయ అండదండలతోనే భవన యజమాని నిబంధనలను ఉల్లంఘిస్తూ ముందుకు సాగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భూమి పేరుమార్పు పేరుతో మోసం.. --సీపీఐ నేతపై భూకబ్జా ఆరోపణలు

--ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబం




పెద్దపల్లి , జూన్ 15:(లోకల్ గైడ్ )పెద్దపల్లి పట్టణంలోని ఉదయ్‌నగర్‌కు చెందిన పెర్క శ్రవణ్‌కుమార్ కుటుంబం తమ వ్యవసాయ భూమిని అక్రమంగా కబ్జా చేశారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. బాధితుల కథనం ప్రకారం, పెద్దపల్లి పరిధిలోని రంగంపల్లి శివారులో సర్వే నంబర్లు 66/2, 66/3, 67లలో మొత్తం 1.28 ఎకరాల వ్యవసాయ భూమిని తమ తాత పెర్క హనుమయ్య 1983లో కీర్తి రాములు, కీర్తి మల్లయ్య, జనగామ పోషాల నుంచి కొనుగోలు చేశారని తెలిపారు. అప్పటి నుంచి తామే ఆ భూమిని సాగు చేసుకుంటూ కాస్తులో ఉన్నామని, దీనికి సంబంధించిన అన్ని లింక్ డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అయితే సర్వే నంబర్ 66/2లోని 16 గుంటల భూమి అకారణంగా పెర్క రాములు, పెర్క నర్సయ్య పేర్లపైకి మారిందని తెలిపారు. ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న సమయంలో తాండ్ర సదానందం అనే వ్యక్తి తమ భూమిని తిరిగి తమ పేరుపైకి తెప్పిస్తానని నమ్మబలికి, తమ తాతతో తెల్లకాగితాలపై సంతకాలు తీసుకున్నాడని ఆరోపించారు. అనంతరం భూమిని తమ పేరుపైకి మార్చకపోగా, అందులో 8 గుంటలను తన పేరు మీదకు, మరో 8 గుంటలను పెర్క నర్సయ్య పేరు మీదకు పట్టా చేయించుకున్నాడని ఆరోపించారు. ఈ విషయమై ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతూ, తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని వాపోయారు. అలాగే రెండు గుంటలు, మూడు గుంటలు ఇస్తామని రాజీ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు భాదితులు వాపోయారు. భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న తాండ్ర సదానందంపై తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే సీపీఐ పార్టీ నాయకత్వం ఆయనను సస్పెండ్ చేయడంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి పదవులు ఇవ్వవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో పెర్క శ్రవణ్‌కుమార్, పెర్క రాజేశం, పెర్క లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# "లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు మరో ముందడుగు"

భూ సేకరణకు తక్షణమే చర్యలు

రిజర్వాయర్ నిర్మాణానికి ప్రత్యేక జీవో అవసరం లేదు

షాద్నగర్ ప్రజల దాహార్తిని తీర్చండి

రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారుతో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బేటి.

( లోకల్ గైడ్ షాద్ నగర్ ) లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రయత్నాల్లో మరో ముందడుగు పడింది ఈ మేరకు సోమవారం నాడు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్తో భేటీ అయ్యారు. షాద్నగర్ నియోజకవర్గం ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చాలని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసేందుకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ ప్రాంత ప్రజలకు తాగునీటి సాగునీటి అవసరాలు చాలా దుర్భరంగా ఉన్నాయని ప్రతికూల పరిస్థితులలో తాగునీరు పూర్తిగా కటకట గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రికి నివేదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. రిజర్వాయర్ నిర్మాణంలో భూసేకరణ చాలా ప్రాముఖ్యమైనదని తొలుత ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలని ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ అన్నారు. భూసేకరణకు సంబంధించి తక్షణమే కార్యాచరణ రూపొందే విధంగా తాను సహకరిస్తానని ఆదిత్యనాథ్ ఈ సందర్భంగా స్పందించారు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్కు ప్రత్యేక జీవో అవసరం లేదని పాలమూరు రంగారెడ్డి లో భాగంగా ఈ రిజర్వాయర్ అనుసంధారింపబడినందువల్ల ఎలాంటి ప్రత్యేక అనుమతులు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. తాను ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి భూసేకరణకు పూనుకునే విధంగా చూస్తానని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు తో జరిగిన ఈ భేటీ లో ఎమ్మెల్యే తోపాటు ఏఎంసి డైరెక్టర్ టి కర్ణాకర్ తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ పాల్గొన్నారు.

# సొంతగూటికి' చేరిన అన్నారం ఉపసర్పంచ్ సమ్మయ్య యాదవ్

బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లింది బీఆర్ఎస్ (టీఆర్ఎస్) మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్

బలవంతపు చేరికలను తిప్పికొట్టిన ఉపసర్పంచ్.. 24 గంటల్లోనే తిరిగి గులాబీ గూటికి!



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి)మంథని నియోజకవర్గంలో అధికార బలంతో కాంగ్రెస్ నాయకులు సాగిస్తున్న బెదిరింపు రాజకీయాలు సాగవని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లామహాదేవపూర్ మండల బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామ ఉపసర్పంచ్ పర్శవేని సమ్మయ్య యాదవ్‌ను ప్రలోభపెట్టి, భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా కాంగ్రెస్‌లో చేర్చుకున్న కుట్రలను ఒక్కరోజులోనే తిప్పికొట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకుల కుతంత్రాలను పసిగట్టిన ఉపసర్పంచ్ సమ్మయ్య యాదవ్.. 24 గంటలు గడవకముందే తిరిగి తన సొంత పార్టీ అయిన టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కిరణ్ సమక్షంలో ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

**బహుజన వర్గాలపై 'ఆ మూడు ఓట్ల' కుటుంబం పెత్తనమా?**

ఈ సందర్భంగా గోల్కొండ కిరణ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో స్థానిక మంత్రి, ఆయన తమ్ముడు వ్యవహరిస్తున్న అప్రజాస్వామిక తీరును ఈ ప్రాంత ప్రజానీకం నిశితంగా గమనిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను అదే సామాజిక వర్గాలపైకి ఉసిగొలుపుతూ.. రాజకీయంగా ఈ ప్రాంతంలో ఎప్పుడూ కేవలం 'మూడు ఓట్లు' కలిగినటువంటి ఆ కుటుంబానిదే పెత్తనం ఉండేలా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో అత్యధిక శాతంగా ఉన్న బహుజన వర్గాలు ఈ రాజకీయ క్రీడను గమనించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఆరు గ్యారంటీలను అటకెక్కించారు..**

ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను అటకెక్కించిన స్థానిక మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును ప్రజాక్షేత్రంలో నిలదీయాలని కిరణ్ పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో మంథని నియోజకవర్గంలో పుట్ట మధన్న నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు:**

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీర్ల ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, వార్డు మెంబర్ అరిగల స్రవంతి-శ్రీనివాస్, ఇరుగు రాళ్ల సమ్మరాజ్, సీనియర్ నాయకులు గణపతి చారి, పానుగంటి సంతోష్ చారి, సోదారి పోచయ్య, గద్దం రాజు, రాజిరెడ్డి, బందం రాజిరెడ్డి, నగునూరి నగేష్ గౌడ్, కక్కెర్ల సతీష్, నీర్ల లక్ష్మి రాజం, పంచిక సమ్మయ్య, శంకరయ్య, పరశవేణి పెద్దరాజయ్య, వేన్నపరెడ్డి రాజు, చందుపట్ల నారాయణరెడ్డి, తోడేటి మొండయ్య, పానెం రాజులు, పానెం మల్లేష్, పరశవేణి చిన్నన్న మంచినీళ్ల నరేష్, కొండ ఉదయ్ రాజ్, ఎర్రోళ్ల రాజు, రమేష్, పంచిక మణికంఠతో పాటు గ్రామంలోని టీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎమ్మెల్యే శ్రీకారం! విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట అశ్వారావుపేటలో రూ.41.50 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం

విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన తొలి రోజున ఆయన నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. నూతన విద్యా సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి, వారు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.?చిన్నారులతో ముచ్చటించి అల్పాహారం చేసి ?పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కింద కూర్చుని అల్పాహారం చేశారు. చిన్నారులతో మమేకమై వారి చదువులు, ఆశయాలు, పాఠశాలల్లో ఉన్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యా ప్రమాణాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఈ సందర్భంగా



ఆయన పేర్కొన్నారు.?రూ.41.50 లక్షలతో మౌలిక వసతుల కల్పన?నియోజకవర్గంలోని పాఠశాలల్లో రూ.41.50 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. రెడ్డిగూడెం, తిరుమలకుంట కాలనీ, తోగ్గుడెం, మద్దులమడ, నారాయణపురం గ్రామాల్లో రూ.37.50 లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్‌లను ప్రారంభించారు. ఇవి పాఠశాలల భద్రతకు, సురక్షిత వాతావరణానికి దోహదపడతాయని అన్నారు. మద్దులమడ జీపీఎస్ పాఠశాలలో భవనాల పునరుద్ధరణ, తరగతి గదుల మరమ్మతు పనులను ప్రారంభించారు.?ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణందిబ్బగూడెం ప్రభుత్వ పాఠశాలలో రూ.4 లక్షలతో నిర్మించిన ఆధునిక మరుగుదొడ్లను ప్రారంభించారు. ముఖ్యంగా బాలికల ఆరోగ్యం, గౌరవం దృష్ట్యా తాగునీరు, పారిశుధ్య సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్య, నాణ్యమైన బోధన ద్వారా గ్రామీణ విద్యార్థులను ప్రపంచస్థాయితో పోటీ పడేలా తీర్చిదిద్దుతామని జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యా ప్రమాణాల పెంపు, హాజరు శాతం, బోధన నాణ్యతపై సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంచేలా, విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ?నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 15 : వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సీజనల్ వ్యాధుల నివారణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, విష జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం జిల్లాలోని పలు ప్రాంతాలలో డెంగ్యూ వ్యాధితో ప్రజలు అనారోగ్యం బారిన పడ్డారని, ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ కూడా నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, మంచి నీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని, నివాస ప్రాంతాల నడుమ పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం ఉండకూడదని సూచించారు. మురుగునీటి కాల్వలను క్రమం తప్పకుండా శుభ్రపర్చేలా చర్యలు తీసుకోవాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో దోమల వ్యాప్తిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు





తప్పనిసరిగా సందర్శిస్తూ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలని, ప్రతి నివాస ప్రాంతంలో ఫ్రైడే - - డ్రై డే పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. అస్తవ్యస్థ పరిస్థితుల కారణంగా ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలితే, సంబంధిత అధికారులు, సిబ్బందిని బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓపెన్ ప్లాట్లలో వర్షపు, మురుగు జలాలు నిలువ ఉండకూడదని, చెత్తా చెదారం వేయకుండా చూడాలన్నారు. ఈ విషయాలపై జాగ్రత్తలు తీసుకోని ప్లాట్ల యజమానులకు అవసరమైతే జరిమానాలు విధించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు సూచించారు. విష జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధుల బారిన పడిన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలోనే అవసరమైన చికిత్సలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది అన్నివిధాలుగా సన్నద్ధమై ఉండాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. దోమల నివారణ మందులను గ్రామ పంచాయితీలలో అందుబాటులో ఉంచుకోవాలని, వారానికి కనీసం రెండు పర్యాయాలు తప్పనిసరిగా పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా అన్ని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ బడులలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్న హైరిస్క్ ఏరియాలలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా చూడాలని హితవు పలికారు. అనంతరం పొగాకు నియంత్రణపై నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. పొగాకు విక్రయాలకు సంబంధించి నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశాలలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

మంగళవారం - 16 - జూన్- 2026

# క్రీసెంట్ బీఎడ్ కళాశాల గుర్తింపును రద్దు చేయండి

## -మైనారిటీ ముసుగులో నిబంధనలు పాటించడంలేదు..

-కలెక్టరుకు ఫిర్యాదు చేసిన బిజెపినేత సదానందం..



పెద్దపల్లి, జూన్15: (లోకల్ గైడ్ )నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ నిబంధనలకు విరుద్ధంగా పెద్దపల్లి కేంద్రంలో కొనసాగుతున్న క్రీసెంట్ బీఎడ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం జిల్లా కలెక్టరు కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, అనుమతిమేరకు పట్టణంలోనే కొనసాగాల్సిన కళాశాలను వేరేచోటికి మార్చినారని, ఇటీవల పలు పత్రికల్లో కళాశాలకు వ్యతిరేకంగా కథనాలు ప్రచురితం కావడంతో తిరిగి పెద్దపల్లిలోని క్రీసెంట్ పాఠశాల ప్రాంగణంలోకి తీసుకువచ్చారని తెలిపారు. ఎన్సిఈటి నిబంధనల ప్రకారం కళాశాలను ఒక ప్రాంగణం నుండి మరో ప్రాంతానికి తరలించడానికి అనుమతిలేదన్నారు. కళాశాలలో ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, సైకాలజీ ల్యాబ్, లాంగ్వేజ్ ల్యాబ్, మెథడాలజీ ల్యాబ్, సరిపడ గ్రంథాలయం, విద్యార్థులకు అవసరమైన విద్యా వాతావరణం లేదన్న ఆయన ప్రతి సెమిస్టర్కు కనీసం 100రోజుల తరగతులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో తరగతులు సక్రమంగా జరగడంలేదని వివరించారు. నకిలీ హాజరు రికార్డులు నిర్వహించడం, హాజరు లేకుండానే పరీక్షలకు అనుమతించడం, టీచింగ్ ప్రాక్టీస్ కేవలం కాగితాలకే పరిమితం కావడం, ప్రాక్టికల్స్, డిసర్టేషన్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించకపోవడం, మార్కుల నమోదు, విద్యా రికార్డుల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనారిటీ ముద్రవేసుకుని ఎన్ని అక్రమాలైన చేయవచ్చని కళాశాల యాజమాన్యం భావిస్తోందని ఆరోపించారు. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి కళాశాలపై ప్రత్యేక కమిటీతో సమగ్ర విచారణ చేపట్టి, కళాశాల గుర్తింపును రద్దుచేసి యాజమాన్యం, కరస్పాండెంట్, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సదానందం డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థుల నుండి వసూలు చేసిన అక్రమ రుసుములను తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట జూన్ 15:లోకల్ గైడ్ )జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ( ప్రమాదకర ప్రదేశాలు) లో ఇకపై ప్రమాదాలు జరగకుండా రోడ్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారులు రోడ్లకు సమీపములో ఉన్న స్కూల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. జంక్షన్ల దగ్గర సూచిక బోర్డులు హజార్డ్ మార్కర్లు ఏర్పాటు చేయాలని, కల్వర్టుల దగ్గర రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలన్నారు. కోసిగి సర్కిల్లో మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి 167 నాచారం అవుట్ స్టిక్కర్లు వేయాలన్నారు. మరికల్ సర్కిల్లో బ్లాక్ స్పాట్స్ టాప్ 10 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని తెలిపారు. నారాయణపేట సర్కిల్ ఇతర రహదారి మున్సిపాలిటీ పరిధిలో 2025లో 13మరణం సంభవించిందని 18 మంది గాయపడ్డారని తెలిపారు. నారాయణపేట సత్యనారాయణ ఎక్స్ రోడ్లు గత 72 మరణాలు సంభవించాయని మక్తల్ మున్సిపాలిటీలో 2025లో 10 మరణాలు తొమ్మిది మంది గాయపడ్డారని తెలిపారు. దండు ఎక్స్ రోడ్ నల్లజానమ్మ గుడి వద్ద, మక్తల్ బస్టాండ్ చందాపూర్ లో బ్లాక్ స్పాట్ ఉన్నాయని భారీకేడ్లు సూచిక బోర్డులు జీబ్రా క్రాసింగ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరికల్ టౌన్ పెద్ద చింతకుంట జాతీయ రహదారి రంబుల్ ట్రిప్స్ విత్ స్టడీస్ యాక్సిడెంట్ ఏరియా డ్రైవ్ స్లో తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతినెల సమావేశాలు నిర్వహించి రోడ్ కమిటీ సూచనలు ఇవ్వాలన్నారు. హైవేలో మెడికల్ డిపార్ట్మెంట్ సమన్వయంతో పని చేయాలన్నారు. అప్పంపల్లి దగ్గర న్యారో కల్వర్టులో ఉన్నాయని ప్రమాదం జరిగా అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు జాగ్రత్త ఉండాలని అన్నారు. నారాయణపేట బస్టాండ్ దగ్గర ఫ్రూట్ బండ్లు ఇబ్బంది కలుగుతుందని వాటిని తొలగించాలన్నారు. కోస్గి బస్టాండ్ దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సింగారం బోయిన్పల్లి దగ్గర ముళ్లపదలు తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్ , డి.యం హెచ్.ఓ.జయచంద్ర మోహన్,ఆర్ అండ్ బి ఈ ఈ.వెంకట్రాములు,నేషనల్ హైవే డిప్యూటీ ఈ ఈ మహమ్మద్ సుభాన్ , రాజయ్య , అశోక్ ,ఎం సి శంకర్ ఆర్ . టి.ఓ.అధికారి మున్ని సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరకాస్తులను తరితగతిన పూర్తి చేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్, వికారాబాద్ :సోమవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన "ప్రజావాణి" కార్యక్రమంలో అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వార వచ్చిన దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించారని కలెక్టర్ తెలిపారు.ఆర్ డి ఓ మరియు తహసిల్దార్ ల పరిదిలో స్వీకరించిన దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని , ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాశించారు.ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, ఆసరా పెన్షన్లు , రేషన్ కార్డులు, గృహనిర్మాణము, వ్యవసాయం,ఉపాధి, జిల్లా పంచాయతి, భూ సర్వే వివిధ అంశాలపై వచ్చిన దరఖాస్తు లపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా 133 దరఖాస్తులు వచ్చాయని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంకటా చారి,(రెవిన్యూ ), అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ( ఎల్ బి ), అసిస్టెంట్ (ట్రైనీ) కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్ఓ స్వర్ణలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం:

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ జిల్లా (లోకల్ గైడ్) జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రమాదాల నివారణ, ప్రయాణికుల భద్రతపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిజిల్లా వ్యాప్తంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 'బ్లాక్ స్పాట్స్'ను గుర్తించి, అక్కడ తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రహదారుల పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించడం, గుంతలు పడిన రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. రహదారుల వెంబడి ప్రమాద సూచికలు (సైన్ బోర్డులు), స్పీడ్ బ్రేకర్లు, రేడియం లైట్లు, బ్లింకర్లను ఏర్పాటు చేసి భద్రతా చర్యలను పటిష్టం చేయాలని స్పష్టం చేశారు. పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిరంతరం వాహన తనిఖీలు చేపట్టాలని, నిబంధనలు పాటించని వారికి భారీ జరిమానాలు విధించాలని ఆదేశించారు. కేవలం జరిమానాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు, సామాన్య ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రాణ రక్షణ కంటే ఏదీ ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలుఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఉట్నూర్ ఆర్డీఓ మోహన్ సింగ్, ఆర్ అండ్ బి ఈ ఈ నర్సయ్య, జాతీయ రహదారుల సంస్థ (చీనాూ×), రవాణా శాఖ (=ూా), మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



-ఖమ్మం, జూన్ 15:లోకల్ గైడ్ :ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119 లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని, వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్ బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థలో సానిటేషన్ ను చక్కదిద్దేందుకు స్పెషల్ డ్రైవ్

మురుగు కాలువల్లో ముందస్తుగానే పూడికతీత పనులు

కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 15 : నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పరిస్థితులను చక్కదిద్దేందుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని రూ. 70 లక్షలను వెచ్చిస్తూ మురుగు కాలువల్లో ముందస్తుగానే పూడికతీత పనులు జరిపిస్తున్నామని అన్నారు. ఈ పనుల ప్రగతిపై సోమవారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుండి ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఇప్పటివరకు 36 డివిజన్లలో పూర్తయ్యిందని తెలిపారు. మరో 24 డివిజన్లలో చేపట్టాల్సి ఉందని వెల్లడించారు. 01, 17, 39, 40, 43, 6, 7, 22, 23, 24, 45, 52, 56, 58, 59, 21, 34, 18, 10, 11, 13, 14, 31, 32 డివిజన్లలో స్పెషల్ డ్రైవ్ పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి రోజు రెండు నుండి మూడు డివిజన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని అన్నారు. నగర మేయర్, కార్పొరేటర్లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములవుతున్నారని, సర్కిల్ పరిధిలోని సానిటేషన్ కార్మికులు అందరూ పారిశుధ్య పనులను చేపడుతుండడం వల్ల ఆయా డివిజన్లలో సానిటేషన్ పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లను శుభ్రం చేయడం, చెత్తను తరలించడం, పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను శుభ్రం చేయడం వంటి పనులు చేపడుతున్నారని అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగితా డివిజన్లలో కూడా ప్రణాళికాబద్ధంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.





కాగా, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా నివాస ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన జరిపిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ పనుల కోసం ప్రత్యేకంగా రూ. 70 లక్షల నిధులను వెచ్చిస్తున్నామని వెల్లడించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి, పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు, ప్రధాన రహదారులు జలమయంగా మారే అవకాశం ఉన్నందున డీసిల్టింగ్ పనులు చేయిస్తున్నామని అన్నారు. అవకాశం ఉన్న చోట జేసీబీల ద్వారా, మిగితా చోట్ల పారిశుధ్య కార్మికులతో పూడికతీత పనులు చేయిస్తున్నామని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు తమవంతు సహకారం అందిస్తూ, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ప్రజావాణిలో 97 ఫిర్యాదులు స్వీకరణ

-ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి.. కమిషనర్ శ్రీజన

-శాఖల వారీగా వినతుల స్వీకరణ..సంబంధిత అధికారులకు ఆదేశాలు





సైబరాబాద్, జూన్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులు, సూచనలను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) అధికారులు స్వీకరించారు. ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీఎంసీ కమిషనర్ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రాధాన్యత ఆధారంగా సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 97 ఫిర్యాదులు, వినతులు అందగా, వాటిని తదుపరి విచారణ, పరిష్కార చర్యల కోసం సంబంధిత శాఖలకు పంపించారు. శాఖల వారీగా అందిన ఫిర్యాదులు: టౌన్ ప్లానింగ్- 77, ఇంజినీరింగ్- 8, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్-1, చెరువుల విభాగం (లేక్స్)- 2, రెవెన్యూ-2, శానిటేషన్-3, ట్రాన్స్పోర్ట్ - 1, అర్బన్ బయోడైవర్సిటీ -2,0అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్- 1. ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత విభాగాల సమన్వయంతో నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా పరిపాలన దృష్టికి తీసుకువచ్చే సమర్థవంతమైన వేదికగా కొనసాగుతోంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, సమస్యలను వేగంగా పరిష్కరించడం, ప్రజా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం కోసం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని కమిషనర్ తెలిపారు.

# పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన కొప్పుల వెంకట్ రెడ్డి

రాజేంద్రనగర్ ఆర్డీఓగా పనిచేసిన కొప్పుల వెంకట్ రెడ్డికి పదోన్నతి



పెద్దపల్లి: జూన్-15(లోకల్ గైడ్ )పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా కొప్పుల వెంకట్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)గా విధులు నిర్వహించిన కొప్పుల వెంకట్ రెడ్డికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పదోన్నతి లభించడంతో పెద్దపల్లి జిల్లాకు బదిలీ చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులను కలుసుకున్న కొప్పుల వెంకట్ రెడ్డి, ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ఆరోగ్య కార్యక్రమాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పిలుపు

జూన్ 28న పల్స్ పోలియో.. జూలై 13న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం





భూపాలపల్లి:(లోకల్ గైడ్ ప్రతినిధి)భూపాలపల్లి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతిష్టాత్మక ఆరోగ్య కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు. ఐడిఓసి కార్యాలయంలో పల్స్ పోలియో, జాతీయ నులిపురుగుల నిర్మూలన, డయేరియా నివారణ, పొగాకు నియంత్రణ, సీజనల్ వ్యాధుల నివారణపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల కార్యాచరణను ఆయన వివరించారు.జూన్ 28న 'పల్స్ పోలియో'.. 34,728 మంది చిన్నారుల గుర్తింపుజిల్లాలో 0-5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ జూన్ 28 (ఆదివారం) న పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇందుకోసం 34,728 మంది చిన్నారులను గుర్తించామన్నారు. అనివార్య కారణాల వల్ల ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారుల కోసం జూన్ 29, 30 తేదీలలో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జూలై 13న నులిపురుగుల నిర్మూలన దినోత్సవంజాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 13న 1-19 సంవత్సరాల వయస్సు గల 70,773 మంది పిల్లలకు అల్బెన్డజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో అనీమియా (రక్తహీనత) ఏర్పడి అనారోగ్యం బారిన పడుతున్నారని, దీని నివారణకు ఈ మాత్రలు ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో వీటిని పంపిణీ చేయాలన్నారు. ఆ రోజు మిగిలిపోయిన పిల్లల కోసం జూలై 20న 'మాపప్ డే' నిర్వహించి మాత్రలు వేస్తామని చెప్పారు.జూన్ 16 నుండి జూలై 31 వరకు 'స్టాప్ డయేరియా' క్యాంపెయిన్అతిసార నివారణలో భాగంగా జూన్ 16 నుండి జూలై 31 వరకు జిల్లా వ్యాప్తంగా డయేరియా నివారణ ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ వెల్లడించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. మలేరియా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమయ్యే దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## అదనపు కలెక్టర్ ముఖ్య సూచనలు:

ఫ్రైడే - డ్రై డే ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం విధిగా 'డ్రై డే' పాటించి ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.దోమల నివారణ మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల ఉత్పత్తిని అడ్డుకునేందుకు ఆయిల్ బాల్స్ వేయాలి మరియు థీమోపాస్ ద్రావణాన్ని చల్లాలి.అని వ్యక్తిగత పరిశుభ్రత ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తినే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ సమన్వయ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, జిల్లా వైద్యాధికారి (డి ఎమ్ ఒహెచ్ ఓ) డాక్టర్ మధుసూదన్, ఆర్డిఓ హరికృష్ణ, డిపిఓ శ్రీలత, ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకన్నతో పాటు మున్సిపల్, సంక్షేమ శాఖల అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\